


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 14-04-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 186 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### విధినిర్వహణలో ఎన్నికల సంఘం

# విఫలమైంది

- మోదీ సూచనలతో ఈసీ ఏకపక్ష వైఖరి
- ఏపీని రావణకాష్ఠం చేశారు.. ఇదేం తీరు?
- సీఈసీతో ముగిసిన చంద్రబాబు భేటీ



దిల్లీ: ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం విఫలమైందని సీఎం చంద్రబాబు అన్నారు. దిల్లీలో సీఈసీ సునీల్ అరోడాతో సమావేశమై రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణలో తలెత్తిన సమస్యలపై ఫిర్యాదు చేశారు. పలుచోట్ల ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందని తాము అనుమానిస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు, రేపు దిల్లీలోనే ఉంటానని, ఈవీఎంల వ్యవహారాన్ని పలు పార్టీల జాతీయ నేతల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఏపీ చరిత్రలో ఇంతటి అరాచకాలను ఎప్పుడూ చూడలేదన్నారు. దీనికి కారణం ఎవరు? ఈసీ తరువాయి 2లో..

## పారదర్శక ఎన్నికలకు చొరవ చూపాలి



కనీసం 50 శాతం వీవీప్యాట్‌లలో స్లిప్పుల లెక్కింపు జరపాల్సిందేనని తాము డిమాండ్ చేస్తున్నట్లు శ్రీకాకుళం తెదేపా ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. గతంలో పూర్తి పేపర్ బ్యాలెట్ విధానం ఉన్నప్పుడు 12 గంటల్లోనే లెక్కింపు పూర్తయ్యేదని వివరించారు. పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కోసం ఈసీ ఈదిశగా చొరవ చూపాలని కోరారు.

## ఇలాంటి ఎన్నికలు ఎప్పుడూ చూడలేదు



ఢిల్లీః తాను 16 సార్లు ప్రత్యక్ష, పరోక్ష రీతిలో ఎన్నికల్లో పాల్గొన్నానని ఎప్పుడూ ఈ తరహాలో పోలింగ్ జరగలేదని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. ఇవి పూర్తిగా విఫలమైన ఎన్నికలని, అత్యంత బాధ్యతారాహిత్యంగా నిర్వహించారని విమర్శించారు. ఈవీఎంలు తరచూ మొరాయించాయని, సగం ఓటింగ్ జరిగాక మరో యంత్రాన్ని మార్చారని అన్నారు. ఇందులో చాలా తరువాయి 2లో..

## తెదేపాదే విజయం



ఓటు వేసే సమయంలో ఈవీఎం పని చేయక తననే రెండు గంటల పాటు వేచి ఉండేలా చేశారని మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ఆక్షేపించారు. ప్రధాన నియోజక వర్గంలోనే ఇలాంటి పరిస్థితి ఉందని ధ్వజమెత్తారు. జగన్, ప్రశాంత్ కిషోర్ ఆడుతున్న మైండ్ గేమ్ డ్రామాలు పనికిరావని కొట్టి పారేశారు. అభివృద్ధి, సంక్షేమ ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టబోతున్నారని దేవినేని విశ్వాసం వ్యక్తం చేశారు.



### స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద
## పటిష్టభద్రత ఏర్పాటు చేయాలి

న్యూఢిల్లీ: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎం) భద్రపరిచిన సెంటర్ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని వైఎస్సార్‌సీపీ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు వి. విజయసాయిరెడ్డి కోరారు. ఈమేరకు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ సునీల్ ఆరోరాకు శనివారం ఆయన లేఖ రాశారు. ఈసీకి రాష్ట్ర తరువాయి 2లో..

### అవినీతి పార్టీలన్నీ
# ఏకమయ్యాయి



థేనీ (తమిళనాడు): ఎన్నికల ప్రచారంలో భాగంగా తమిళనాడులో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న న్యాయ్ పథకాన్ని ఉటంకిస్తూ ఆ పార్టీని దుయ్యబట్టారు. కాంగ్రెస్ వారు తరువాయి 2లో..

## జలియన్‌వాలాబాగ్ ఘటనకు వందేళ్లు
### అమరవీరులకు రాహుల్ ఘన నివాళి



అమృత్‌సర్: జలియన్‌వాలా బాగ్ దురాగతానికి నూరేళ్ల పూర్తయిన సందర్భంగా అమరవీరులకు కాంగ్రెస్ అధ్యక్షుడు తరువాయి 2లో..

### ఈవీఎంలపై బాబుకు
# ఎందుకు అనుమానం

### ఓడిపోతామేమేననే భయమా?
### వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం: గత ఎన్నికల సమయంలో ఈవీఎంలను తప్పు పట్టని చంద్రబాబు ఇప్పుడు ఈవీఎలంపై అనుమానం వ్యక్తం చేయడం హాస్యాస్పదమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మాన ప్రసాదరావు అన్నారు. అప్పుడు లేని అనుమానం ఇప్పుడొచ్చిందా అని ప్రశ్నించారు. దేశంలో జరిగే ఎన్నికలు ఆక్షేపణకరమైనవి కావని, ఎన్నో ఏళ్లుగా సజావుగా జరుగుతున్నాయని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు అపనమ్మకం కలిగే విధంగా చంద్రబాబు ప్రయత్నించడం సరికాదన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఈవీఎంల్లో లోపాలు ఉన్నాయని చంద్రబాబు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే.

దీనిపై శనివారం మీడియా సమావేశంలో ధర్మాన స్పందిస్తూ.. స్వర్థ ప్రయోజం కోసం చంద్రబాబు నాయుడు రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు నచ్చిన వారిని ఎన్నుకునే హక్కు ప్రజాస్వామ్యం కల్పించిందన్నారు. రోజుకు రెండు మాటలు మాట్లాడే తత్వం చంద్రబాబుదని విమర్శించారు. 130 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించిన మరుసటి రోజే.. ఈవీఎంలు సరిగా పనిచేయలేదని అంటున్నారని గుర్తుచేశారు. చంద్రబాబు మాటలపై ఆయనకే నమ్మకం లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల సంఘాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని ధర్మాన సూచించారు.






# ఇవిఎం..వివి ప్యాడ్లు..జర..భద్రం




విజయనగరం : ఎన్నికలకు సంబంధించిన ఇవిఎంలు, వివిప్యాడ్లు నాలుగుప్రాంతాల్లో బద్రపర్చడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ తెలిపారు. శనివారం అరకు పార్లమెంటు పరిధిలో కురుపాం, పార్వతీపురం, సాలూరునియోజకవర్గాలు, విశాఖ పార్లమెంటరీ పరిధిలోని ఎస్.కోటకు సంబంధించిన ఇవిఎంలు, వివిప్యాడ్లు ఎం.వి.జి. ఆర్‌కాలేజీలోని, విజయనగరం పార్లమెంటుకు సంబంధించిన ఇవిఎంలు, వివిప్యాడ్లు చీపురుపల్లి, నెల్లిమర్ల నియోజక వర్గాలకు సంబంధించిన ఇవిఎంలు, వివిప్యాడ్లు లెండి కాలేజీ, విజయనగరం అసంబ్లీకి సంబంధించిన ఇవిఎంలు, వివిప్యాడ్లు పి.టి.సి కాలేజీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్‌ల్లో బద్రపరిచి శనివారం పరిశీలించామని ఆయన తెలిపారు. అన్ని చోట్ల సిసి కెమెరాలు అదనంగా మరిన్ని సిసి కెమెరాలు కూడా ఉన్నాయన్నారు. సిఆర్‌సిఎఫ్ వాటిని పరిరక్షిస్తుందని ఏ వ్యక్తిని అటు అనుమతించవద్దని ఆదేశాలు ఇచ్చామన్నారు.

# వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు



పరవాడ : పరవాడ మండలములో శనివారము శ్రీరామనవమి వేడుకులు ఘనంగా నిర్వహించారు. వెన్నలపాలెంలో బండారు సత్యనారాయణమూర్తి తాణాంలో జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాధరావు, ఎంపిటిసిసభ్యులు కన్నూరుదేవి, కన్నూరు వెంకటరమణ, చీపురపల్లిలో ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, పరవాడలోమాజీసర్పంచ్ చుక్కరామునాయుడు,ఎంపిటిసిసభ్యులు పైల శ్రీనువాసురావు, సిరపురపు అప్పల నాయుడు, పైల పోతినాయుడు రామునివారికి ప్రత్యేక పూజలు చేశారు. వాడ వాడలా శ్రీరాముని వారికళ్యాణముఅత్యంత వైభవంగా జరిగింది. అనంతరముకోలాటములు,చిటికిలు భజనలుతో శ్రీరామున్ని గ్రామ పురవీధిల్లో అనుపుత్సోవము ఘనంగాజరిగింది. ఈ కార్యక్రమంలో పైలరామారావు, పైలమదు, వర్రి పరిదేశి నాయుడు, రొంగలి గోపాలకృష్ణ, పైలరామచంద్రరావు, రెడ్డిశ్రీను వాసురావు, పైల హరేష్, చిరికి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నసమారాధనకు బారులు తీరిన భక్తజనం

విజయనగరం: జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీశ్రీశ్రీ దేవీ దండుమారమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవార్కి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాధువులకు,భక్తులకు భోజనాలును వడ్డించారు. అనంతరం ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఆర్‌ఐలు శ్రీహరిరావు, రామకృష్ణ, రమేష్ మరియు ఇతర పోలీసు అధికారులు అమ్మవారి ప్రసాదాలను స్వీకరించారు. ఇటీవల అమ్మవారి పండుగ మహొత్సవాలను మూడు రోజులపాటు జిల్లా పోలీసుశాఖ ఘనంగా నిర్వహించింది.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని, అమ్మవారి ప్రసాదాలను స్వీకరించారు.

పలువురు భక్తులు అమ్మవారి అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గని తమ వంతుగా సహాయ సహకారాలను అందించడంతో పాటు, స్వచ్ఛందంగా సేవలను అందించి తమ భక్తిని చాటుకున్నారు.ఈ మహొత్సవ ముగింపు వేడుకల్లో జిల్లా ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఆర్‌ఐలు శ్రీహరిరావు, రామకృష్ణ,రమేష్, ఆర్ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రామనారాయణంలో లేజర్ షో

విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో 60 అడుగుల ఎత్తుగల అభయాంజనేయ స్వామి సన్నిధిలో ప్రతిష్టాత్మకంగా 14వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు హనుమాన్ చాలీసా లేజర్ షో ప్రారంభించనున్నామని ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక సంవత్సరం పాటు ఎంతో కష్టపడి రూపుదిద్దుకున్న ఈ లేజర్ షో 13 నిమిషాల నిడివితో భక్తులను అలరిస్తుందని ప్రకటనలో పొందుపరచారు.

# ఫిర్యాదులొస్తే వెంటనే పరిష్కరిస్తా

## మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ

విజయనగరం : పురపాలక సంఘం పరిధిలో పారిశుద్ధ్యం, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలపై ఫిర్యాదులొస్తే వెంటనే పరిష్కరిస్తానని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ అన్నారు. సమస్యలేవైనా ఉంటే ప్రజలు నేరుగా తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పట్టణంలో శనివారం 2వ వార్డు పరిధిలో కొత్తపేట ప్రధాన రహదారి కాలువల్లో పూడికతీత పనులను చేపట్టారు. ఈ పనులను కమిషనర్ ఎస్.ఎస్.వర్మ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్.ఎస్.వర్మ మాట్లాడుతూ పారిశుద్ధ్యం మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది నిత్యం ఆయా వార్డుల్లో పర్యటించి కాలువలను తీసి, వీధులను శుభ్రం చేస్తున్నారన్నారు. ఫిర్యాదులు వస్తే వెంటనే సిబ్బందిని పంపించి పరిష్కరిస్తున్నామన్నారు. వార్డు పర్యటనల ద్వారా స్వయంగా ఆయా వార్డుల్లో సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. పట్టణంలో కాలువల్లో పూడికతీత పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని కాలువల్లో పూడికతీత పనులను చేపడుతున్నామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో ప్రాంతాలను గుర్తించి పనులు చేస్తున్నామన్నారు. రెండు నెలలు పాటు ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. సెలవురోజుల్లో కూడా పనులను చేపడుతున్న సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. వర్షాకాలం నాటికి పట్టణంలో అన్ని కాలువల్లో పూడికతీత పనులను పూర్తిచేస్తామన్నారు. పారిశుద్ధ్య మెరుగుదలకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చెత్తా చెదారాలు కాలువల్లో వేయకుండా పురపాలక వాహనాలకు తడి, పొడి చెత్తలను వేరుచేసి అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే భవన నిర్మాణ వ్యర్థాలను కాలువల్లో వేయవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే కాలువలపై ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదన్నారు. కాలువలపై నిర్మాణాలు వలన కాలువలను శుద్ధి చేయుటకు అవకాశం వుండడం లేదన్నారు. కాలువలపై నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాలువలపై నిర్మాణాలను తొలగిస్తామన్నారు. పట్టణంలో ఇంటింటికి చెత్తసేకరణ కార్యక్రమంతో మెరుగైన ఫలితాలు లభిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డా.దీపక్, పలువురు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# వైభవంగా నవమి వేడుకలు..



గాజువాక : శ్రీరామనవమి వేడుకలు శనివారం గాజువాకలో వైభవంగా జరిగాయి. వాడవాడల్లో జరిగిన కళ్యాణోత్సవాలలో భాగంగా వీధులన్నీ శ్రీరామనామ స్మరణతో మారుమోగాయి. ఆలయాలన్నీ ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడటంతో భక్తిభావం ఉప్పొంగింది. అందులో భాగంగా 50వవార్డు సంజీవగిరి కాలనీలోని రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గాజువాక వైసిపి నాయకుడు తిప్పల.నాగిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన పాలనకు, నీతినిజాయితీలకు నిలువెత్తు నిదర్శనమయిన శ్రీరాముని నేటి యువత ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలన్నారు. రాష్ట్రంలో ఇన్నాళ్లు రాక్షసపాలన నడిచిందన్న ఆయన జరిగిన ఎన్నికల ఫలితాలలో జగన్మోహన్ రెడ్డి విజయంతో రామరాజ్యం పునఃప్రారంబమవుతుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా వైసిపి నాయకుడు దొడ్డి.రమణ ఆధ్వర్యంలో సీతమ్మవారికి చీర,సారెను అందజేసి స్థానిక ఎన్టీఆర్ కూడలిలో వడపప్పు,పానకాన్ని ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దాల. అప్పారావు, మంత్రి. మంజుల,పూడి.శాంతి,సలీం తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న స్వర్ణపుష్పాలనిమిత్తం

## *3 లక్షల 20 వేల విరాళం*



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనారసింహస్వామివారికి స్వర్ణపుష్పార్చనకు వినియోగించే స్వర్ణపుష్పాల నిమిత్తం కేజీబీ యాడ్స్ సంస్థ తరుపున కేబీ సింఘ్, త్రినాద్ సింఘ్, సుబ్రహ్మణ్యేశ్వర సింఘ్ మరియు వెంకటేశ్వరరావు, డాక్టర్ పవన్ కో ఆప్ టెక్స్ వారు ఐదు స్వర్ణపుష్పాల నిమిత్తం 3లక్షల 20వేల రూపాయలను చెక్ ను శనివారము నాడు ఆలయ స్థానాచార్యులు టీపీ రాజగోపాల్ ఆలయ సూపెర్డెంట్ ని కలిసి చెక్కను వారికి అందజేశారు.

# జనసేన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం



గాజువాక : సార్వత్రిక ఎన్నికలు ముగిసినవేళ జనసేన కార్యకర్తలంతా ప్రజాజీవితంలో వారిపక్షాన ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడాలని ఆపార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి వి.వి.లక్ష్మీనారాయణ అన్నారు.శనివారం గాజువాకలోని ఓ ప్రయివేటు హోటల్లో జరిగిన జనసేన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతి జనసేన కార్యకర్త సైనికుడిలా పనిచేసారని అన్నారు.ఎన్నికల ప్రచారం ముగిసిన వెంటనే అన్ని రాజకీయపార్టీల నేతలు సొంత పనులు వ్యాపారంలో నిమగ్నం అయిపోయినప్పటికీ జనసేన,సిపిఐ,సిపిఎం పార్టీల కార్యకర్తలు,నాయకులు ప్రజా సమస్యలపై పోరాటానికి ప్రజలలోకి వెళున్నారని,అందుల్లో బాగంగా ఎన్నికలు జరిగిన మరుసటి రోజునే ఫిషింగ్ హర్బర్ కి వెళ్ళి మత్స్యకారుల సమస్యల పై వివరాలు తెలుసుకోవటం అని అన్నారు.ఈ సమావేశంలో జనసేనపార్టీ నాయకులు శివశంకర్,సతీష్,గడసాల.అప్పారావు,తిప్పల రమణారెడ్డి,పివి రావు,ఆకుల చంద్రశేఖర్,వామపక్ష నాయకులు నర్సింగరావు,స్టాలిన్, సుబ్బారావు,బిఎస్పీ నాయకులు పెంటారావు తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

### ఇలాంటి ఎన్నికలు ఎప్పుడూ చూడలేదు

అనుమానాలు తలెత్తుతున్నాయని అభిప్రాయపడ్డారు. వరుసల్లో నిలబడిన వారికి కనీస సౌకర్యాలు కూడా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## విధినిర్వహణలో ఎన్నికల సంఘం విఫలమైంది

బాధ్యత తీసుకుంటుందా అని ప్రశ్నించారు. శనివారం మధ్యాహ్నం చంద్రబాబుతో సహా 15 మంది తెదేపా ప్రతినిధుల బృందం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను కలిసింది. రాష్ట్రంలో పోలింగ్ జరిగిన తీరు, ఈవీఎంలలో తలెత్తిన లోపాలు తదితర అంశాలను ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల వేళ ఇష్టప్రకారం అధికారులను బదిలీ చేసుకుంటూ రాష్ట్రాన్ని రావణకాష్ఠంలా మార్చారని ధ్వజమెత్తారు. దీంతో రాష్ట్రంలో ప్రజాజీవనం స్తంభించిపోయిందన్నారు. ఉదయం నుంచి తిండీ, నీళ్లు లేకుండా ఓటర్లు క్యూలైన్లలో ఇబ్బందులు పడ్డారన్నారు. రాజ్యాంగ సంస్థలన్నింటినీ దెబ్బతీస్తున్నారని దేశంలోని అన్ని పార్టీలూ ఘోషిస్తున్నాయని చెప్పారు. ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఎన్నికల నిర్వహణలో ఈసీ వ్యవస్థాగతంగా వైఫల్యం చెందిందని ధ్వజమెత్తారు. బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించే పద్ధతి మళ్లీ రావాలన్నారు. ఎన్నికల సంఘం పక్షపాత ధోరణితో వ్యవహరించి కారణాలు చెప్పకుండానే అధికారులను బదిలీలు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం అధికారాలను సైతం గుర్తించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈవీఎంల మొరాయింపుపై వైకాపా ఒక్క మాటా మాట్లాడలేదన్నారు.

మోదీ సూచనలతో ఈసీ ఏకపక్ష వైఖరి

వైకాపా ఫిర్యాదులతో భారీగా ఓట్లు తొలగించారని, ఈ అంశంపై తెదేపా ఇచ్చిన ఫిర్యాదులను పట్టించుకోలేదన్నారు. తమ నేతలపై రాజకీయ దురుద్దేశంతో వ్యవహరించారని మండిపడ్డారు. వైకాపా తప్పుడు ఫిర్యాదులతో ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారన్నారు. ఓటువేసే ప్రాథమిక హక్కును కాపాడటంలో ఈసీ విఫలమైందని విమర్శించారు. రాష్ట్రానికి అవసరమైన మేర పోలీసు బలగాలను పంపలేదన్నారు. 50శాతం వీవీప్యాట్ స్లిప్పులు కచ్చితంగా లెక్కించాలని డిమాండ్ చేశారు. 50శాతం వీవీప్యాట్‌లు లెక్కించడానికి ఆరు రోజులు సమయం పడుతుందని ఈసీ చెబుతోందని, బ్యాలెట్ విధానంలో అయితే ఓట్ల లెక్కింపు ఒక్క రోజులో పూర్తయ్యేదని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మోదీ సూచనల మేరకే ఈసీఐ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. విపక్షాలు ఇచ్చిన ఫిర్యాదులనూ పట్టించుకోవడంలేదన్నారు.

తెల్లవారు వరకు పోలింగ్.. ఇదేం ప్రజాస్వామ్యం?

సీఎస్‌ను ఏకపక్షంగా బదిలీచేసి సీబీఐ కేసుల్లో ఉన్న ఐఏఎస్‌ను సీఎస్‌గా నియమించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల్లో ఈవీఎంలు పనిచేయకపోయినా పట్టించుకోలేదని, తెల్లవారు జామువరకు పోలింగ్ జరిగిందంటే ఇదేం.. ప్రజాస్వామ్యం?.. ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రజల ఓపికను పరీక్షించిందంటూ సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఎన్నికల్లో హత్య జరిగినా.. మహిళలపై దాడి జరిగినా ఈసీ పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో వేల సంఖ్యలో ఈవీఎంలు ఫెయిల్ కావడానికి కారణమేంటని నిలదీశారు. ప్రపంచంలో చాలా దేశాలు పేపర్ బ్యాలెట్‌లు వాడుతున్నాయని సీఎం గుర్తు చేశారు.

ఆ స్లిప్పులు లెక్కించేందుకు 6 రోజులా?

పోలింగ్ ఆలస్యానికి కారకులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. ఈవీఎంల పనితీరుపై అందరికీ సందేహాలు ఉన్నాయని, తప్పుడు విధానాలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. పేపర్ బ్యాలెట్‌లపై అందరికీ అవగాహన ఉంటుందని చెప్పారు. ఇందుకోసం 22 రాజకీయ పార్టీలు సుప్రీం కోర్టును సైతం ఆశ్రయించాయన్నారు. బ్యాలెట్‌ను లెక్కించేందుకు 16గంటల సమయం పడుతుందని, మరి వీవీప్యాట్ స్లిప్పులు లెక్కించేందుకు ఆరు రోజులు సమయం ఎందుకు? అని ప్రశ్నించారు. వీవీప్యాట్ స్లిప్పులు లెక్కించాలంటే ఎందుకు భయపడుతున్నారని నిలదీశారు.

ఈసీపై యుద్ధానికి సిద్ధం

ఈసీఐపై పోరుకు తెదేపా సిద్ధమైంది. పోలింగ్ జరిగిన తీరు, కనీస సౌకర్యాల కల్పన, ఈవీఎంల మొరాయింపు తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో నేతలు దిల్లీలో సీఈసీ సునీల్ అరోడాకు ఫిర్యాదు చేశారు. అవసరమైతే నిరసనలు చేసేందుకు కూడా వెనకాడబోమని తేల్చి చెప్పారు. వీవీప్యాట్‌ల లెక్కింపు తీర్పుపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం దిల్లీ చేరుకున్న తెదేపా మంత్రులు, నేతలు ఈటీవీతో మాట్లాడారు.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టభద్రత ఏర్పాటు చేయాలి

ప్రభుత్వం సహకరించే పరిస్థితులు లేనందున ఈవీఎంలు భద్రపరిచిన కేంద్రాల వద్ద సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్ వంటి కేంద్ర బలగాలను మొహరించాలని విజ్ఞప్తి చేశారు. 24 గంటలు పనిచేసేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఓట్లు లెక్కించడానికి చాలా సమయం ఉన్నందున స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద గట్టి నిఘా పెట్టాలని కోరారు.

ఎన్నిల సంఘంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేయడమే కాకుండా, ధర్నాలు కూడా చేసిన నేపథ్యంలో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించినందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల సంఘానికి విజయసాయిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 11న ముగిసిన సంగతి తెలిసిందే. మే 23న ఓట్లను లెక్కించనున్నారు.

## అవినీతి పార్టీలన్నీ ఏకమయ్యాయి

ఇప్పుడు న్యాయం జరుగుతుంది (అబ్ హోగా న్యాయ్) అని నినదిస్తున్నారు. అంటే 60 ఏళ్ల వారి పాలనలో ప్రజలకు న్యాయం జరగలేదని ఒప్పుకున్నారు అని మోదీ వ్యాఖ్యానించారు. తమిళనాడులో డీఎంకేతో కలిసి మహాకల్తీ కూటమిని ఏర్పాటు చేశారని విమర్శించారు. భాజపా హయాంలో భారతదేశం కొత్తపుంతలు తొక్కుతోందని.. అది చూసి ప్రతిపక్ష కూటమి సంతోషంగా ఉండలేపోతోందని ఆరోపించారు.

గతంలో ఎన్నో అవమానాలకు గురి చేసినప్పటికీ.. అధికారం కోసం తిరిగి కాంగ్రెస్‌తో చేతులు కలిపారని పరోక్షంగా డీఎంకేపై మోదీ విమర్శలు గుప్పించారు. డీఎంకే అధినేత స్టాలిన్ ప్రతిపాదించినట్లు ప్రధానిగా రాహుల్‌ను.. వారి కూటమిలో ఎవరూ అంగీకరించడం లేదని వ్యాఖ్యానించారు. మహాకూటమిలో చాలా మంది ప్రధాని పదవి కోసం వేచిచూస్తున్నారన్నారు. దేశాన్ని కుదిపేసిన 2జీ స్పెక్ట్రమ్ కేసులోనూ డీఎంకే నేతలు కాంగ్రెస్‌ను విమర్శించారని పేర్కొన్నారు. అవినీతిలో కూరుకుపోయిన పార్టీలన్నీ తనను ఓడించడం కోసం ఏకమయ్యాయని ఆరోపించారు.

ఈ సందర్భంగా అన్నాడీఎంకే దివంగత నేతలు జయలలిత, ఎంజీ రామచంద్రన్ సేవల్ని మోదీ గుర్తుచేసుకున్నారు. థేనీ ఆ ఇద్దరు మహానాయకులకు చెందిన ప్రాంతమనీ.. ఇక్కడ బరిలో నిలపడానికి కాంగ్రెస్‌కు కనీసం స్థానిక నేతలు కూడా దొరకలేదన్నారు. 39 లోక్‌సభ స్థానాలతో పాటు 18 అసెంబ్లీ సీట్లకు తమిళనాడులో ఏప్రిల్ 18న ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల నేపథ్యంలో అధికార అన్నాడీఎంకే, భాజపా కూటమిగా ఏర్పడగా.. ప్రతిపక్ష కాంగ్రెస్, డీఎంకే కలిసి బరిలోకి దిగనున్నాయి.

## జలియన్‌వాలాబాగ్ ఘటనకు వందేళ్లు

రాహుల్ గాంధీ ఘన నివాళులర్పించారు. అమృత్‌సర్‌లోని జలియన్‌వాలా బాగ్ మెమోరియల్‌ను శనివారంనాడు ఆయన సందర్శించారు. పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. పంజాబ్ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్, రాష్ట్ర మంత్రి నవజ్యోత్ సింగ్ సిద్ధూ తదితరులు రాహుల్ వెంట ఉన్నారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం, దేశ విముక్తి కోసం చేసిన పోరాటాలు, త్యాగాలు అమూల్యమైనవని అక్కడి సందర్శకుల పుస్తకంలో రాహుల్ రాశారు. దేశ విముక్తి కోసం చేసిన త్యాగాలు జాతి ఎన్నటికీ మరిచిపోదు. ఇందుకోసం సర్వం అర్పించిన భరతమాత పుత్రులకు అభివందనాలు. జైహింద్' అని సందర్శకుల పుస్తకంలో రాహుల్ పేర్కొన్నారు. అంతకుముందు, జలియన్‌వాలా బాగ్ ఊచకోతలో అశువులు బాసిన వారికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ పోస్టులో నివాళులర్పించారు.

నాటి ఘటనలో...

ఎలాంటి విచారణ జరపకుండానే ప్రజలపై చర్యలు తీసుకునే అతి క్రూరమైన 'రౌలట్' చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సైపుద్దీన్ ఖిచ్లూ, డాక్టర్ సత్యపాల్‌ను అరెస్టు చేసినందుకు నిరసనగా ప్రజలు జలియన్ వాలా బాగ్ మైదానంలో 1919 ఏప్రిల్ 13న శాంతియుతంగా సభ జరిపారు. నాటి బ్రిటిష్ సైనికాధికారి జనరల్ డయ్యర్ నాయకత్వంలోని సాయుధ మిలటరీ దళం అక్కడకు చేరుకుంది. ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండానే ప్రజానీకంపై కాల్పులకు ఆయన ఆదేశాలిచ్చారు. దీంతో బుల్లెట్ల వర్షం కురిసింది. అమాయక ప్రజలు హాహాకారాలు చేస్తూ నేలకొరిగారు. లెక్కకు మిక్కిలిగా క్షతగాత్రులయ్యారు. బ్రిటిష్ రికార్డుల ప్రకారం నాటి ఘటనలో 379 మంది వరకూ స్త్రీలు, పురుషులు, పిల్లలు మరణించగా, 1200 మంది గాయపడ్డారు. జాతీయ కాంగ్రెస్ జరిపిన స్వతంత్ర దర్యాప్తులో మృతుల సంఖ్య 1100 పైమాటే. ఈ ఊచకోత ఘటన జరిగి నేటికి 100 ఏళ్లు పూర్తయినా బ్రిటిష్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో క్షమాపణ చెప్పలేదు.

## ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు



డాబాగార్డెన్స్: ఎంవిపిలోని ఏ.ఎస్. రాజ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో అధిక శాతం మార్కులు, గ్రేడ్ లు సాధించి కళాశాల లో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, కళాశాల సెక్రటరీ డాక్టర్ ఎస్వి. హెచ్. రాజేంద్ర, కరస్పాండెంట్ విజయ రాజేంద్ర, కళాశాల ప్రిన్సిపల్ జీ. వి నారాయణరావు తదితరులు పుష్పగుచ్చాలతో విద్యార్థులను అభినందించారు. కళాశాల లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిలో చిన్న వాల్తేర్ రెల్లి వీధికి చెందిన చెన్నా ప్రమోదిని సి ఈ సి ఇంగ్లీష్ మీడియం, ప్రీతి ఎంఈసి, భానుప్రియ ఎంపీసీ, సునీత సిఈసి, యామిని ఎం ఈ సి, బేగం ఎంపీసీ మొదలగువారు ఉన్నారు . కళాశాల అధికారులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మును ముందు ఇంకా చక్కటి ప్రతిభ కనబరచి కాలేజీ పేరు ప్రతిష్టలు పెంచే విధంగా చదవాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా పైకి ఎదగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## మే 9న గీతం బిఎస్సీ, ఎమ్మెస్సీ ప్రవేశ పరీక్ష

సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా నిర్వహిస్తున్న బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులలో ప్రవేశానికి మే 9వ తేదీన గీతం సైన్స్ అడ్మిషన్ టెస్ట్ (జి శాట్-2019) ను నిర్వహిస్తున్నట్లు ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్రబాబు తెలిపారు. ఇంటర్ బైపిసి సబ్జెక్టులతో ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు బ్యాచులర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ (బిఇఎమ్), బ్యాచులర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బిసిఎ), ఐదేళ్ల ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, బిఎస్సీలో బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, బయెఇన్ఫర్మేటిక్స్, బయోటెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీ కాంబినేషన్‌లతో కోర్సులను ఆఫర్ చేస్తున్నామని, అలాగే ఎంపిసి విద్యార్థులకు మేథ్స్,పిజిక్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ కాంబినేషన్‌లతో బిఎస్సీ డిగ్రీ కోర్సులను ఆఫర్ చేస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు.డిగ్రీ పూర్తి చేసిన వారికి ఎమ్మెస్సీలో అప్లైడ్ మేథ్స్, ఫిజిక్స్, డేటా సైన్స్, ఎలక్ట్రానిక్స్ సైన్స్, కెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, బయె ఇన్ఫర్మేటిక్స్, బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కోర్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కోర్సులకు సంబంధించిన పూర్తి సమాచారం, ప్రవేశ ధరఖాస్తుల కోసం గీతం వెబ్‌సైట్ www.gitam.eduను పరిశీలించాల్సిందిగా సూచించారు.పూర్తి చేసిన ధరఖాస్తులను ఏప్రిల్ 30వ తేదీలోగా అందజేయాలని సూచించారు.

## నేడు సీతారామ కళ్యాణం



డాబాగార్డెన్స్: విశాఖ పాత నగరం లో ఉన్న కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి చెందిన దత్తత ఆలయం జగదాంబ సెంటర్లోని అంబికా బాగ్ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నేడు శ్రీరామనవమి పురస్కరించుకొని సీతరామచంద్ర స్వామి కి కళ్యాణోత్సవం అత్యంత వేడుకగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్. పుష్పనాదం తెలియజేశారు. శనివారం ఉదయం దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీరామ నవమి వేడుకలు ఈనెల 16 వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కనకమహాలక్ష్మి ఆలయ ట్రస్టీ గనగళ్ల సత్య మాట్లాడుతూ ఈనెల 11న సాయంత్రం 6:30 ధ్వజారోహణ పూజలతో శ్రీరామ నవమి వేడుకలను ప్రారంభించినట్లు తెలిపారు. 14న ఆదివారం 10 గంటలకు సీతారావ ంచంద్ర స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. 15న శ్రీరామ పట్టాభిషేక పూజలు నిర్వహిస్తున్నట్లు జీ. సత్య పేర్కొన్నారు. ఆరోజు సాయంత్రం 5 గంటలకు రథోత్సవం, ధ్వజ అవరోహణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.16న సాయంత్రం ద్వాదశ ప్రదక్షిణలు, సీతారామ స్వాములకు పుష్ప ఉత్సవం, పవళింపు సేవలను నిర్వహిస్తామన్నారు. అభిషేకాలకు భక్తులు 516 రూపాయలు, కళ్యాణోత్సవానికి 1,116లు చెల్లించి ముందుగా గోత్రనామాలతో ఆలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఈవో సూచించారు.

## పోలింగ్ సరళిపై అభ్యర్థుల అంచనాలు

యలమంచిలి రూరల్: ఎన్నికల ప్రచారం వ్యూహాలతో నెల రోజలుగా క్షణం తీరిక లేకుండా బిజీ ఉండే ప్రధాన పార్టీల అభ్యర్థులంతా పోలింగ్ ముగియడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. అనకాపల్లి ఎంపి అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పార్టీ కార్యాలయాంలో కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో పోలింగ్ సరళిని, పోలింగ్ శాతాన్ని కార్యకర్తలు తెచ్చిన నివేదికలను పరిశీలించారు. అనంతరం ఆయన పాయకరావుపేట, అనకాపల్లి, చోడవరం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఆ ప్రాంత నాయకులను కలిశారు.టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు ఎక్కువ సమయం అచ్యుతాపురంలోని సొంతింటిలో గడిపారు. జనసేన పార్టీ అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ గ్రామాల్లో తిరిగారు. ఎవరికి వారు భార మెజార్టీతో గెలుస్తామని అంచనాలు వేసుకుంటున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కొయ్యూరు ప్రతిభ

కొయ్యూరు: కాకరపాడు గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివే 110 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే వారిలో 63 మంది ఉత్తీర్ణత సాధించారు. 57శాతం ఉత్తీర్ణతను కళాశాల సాధించింది. ఇంటర్ మొదటి సంవత్సరంలో 111 మంది పరీక్షలు రాస్తే 55 మంది ఉత్తీర్ణత సాధించారు. కళాశాలకు సంబంధించి మొత్తం రెండు సంవత్సరాల ఉత్తీర్ణతను చూస్తే 52శాతం ఉత్తీర్ణతను సాధించింది. ఇక్కడ విద్యార్థులు దూరంగా ఉన్న కేడిపేట వెళ్లి పరీక్షలు రాయడం ఇబ్బందిగా మారింది. ఈ ప్రభావం పరీక్షలపై చూపుతుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సత్యరాజ్ మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో 50శాతం దాటిందన్నారు. ద్వితీయ సంవత్సరం బైపిసి విద్యార్థి కె.భరత్‌కుమార్ 9.1 శాతం జిపిఎ సాధించారన్నారు.

## గురుకులానికి ముగ్గురి ఎంపిక

రోలుగుంట: మండలంలోని శరభవరం ప్రాథమిక పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారు. ఏటా 5వ తరగతి ప్రవేశాలకు సంబంధించి ప్రభుత్వం ఏపిజిపి సెట్ నిర్వహిస్తుంది. ఇందులో ఉత్తీర్ణత సాధిస్తే గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ మేరకు శరభవరం ప్రాథమిక నుంచి తాడి మాధురి, ఉడతపల్లి, మల్లీశ్వరి, ఉడతపల్లి హర్షిణి ఎంపికయ్యారు. వారిని హెచ్‌ఎం భాస్కరరావు, ఉపాధ్యాయులు కొణతాల గిరి, రామారావు, శివప్రసాద్, సుభాషిణి, సంతోషి అభినందించారు.

## జలియన్ వాలాబాగ్ అమరవీరులకు నివాళి



విశాఖ సిటీ: జలియన్‌వాలాబాగ్ దురంతం జరిగి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా మృతివీరులకు నివాళులర్పిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సిపిఎం, సిపిఐ నగర కమిటీల ఆధ్వర్యంలో నివాళి సభ జరిగింది.

ఈ సందర్భంగా సిపిఐఎం రాష్ట్రకార్యదర్శి కా॥ సి.హెచ్.నర్సింగరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో అత్యంత దురదృష్టమైన, హేయమైన సంఘటనగా జలియన్ వాలాబాగ్ ఉదంతం నిలిచిపోయింది. నాటి బ్రిటిష్ పాలకుల దుశ్చర్యకు వేలాదిమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఇది అత్యంత హేయమైన ఘటన జలియన్ వాలాబాగ్ అని సామ్రాజ్యవాదం తమ దోపిడీని ఎదిరించేవారిపై ఇటువంటి అనేక ఘటనలు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాయని ప్రస్తుతం తడిగుడ్డలతో గొంతులు పిసికే పద్ధతిలో దాడులు చేస్తున్నాయని, వీటికి కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు వంత పాడుతున్నాయని అన్నారు. ఈ సామ్రాజ్యవాదం నశించాలంటే సోషలిజమే ఏకైక మార్గమని అన్నారు.

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కా॥ జె.వి.సత్యన్నారాయణ మాట్లాడుతూ జలియన్ వాలాబాగ్‌కు చేరుకున్న వందలాదిమంది పంజాబీలకు జనరల్ రెజినాల్డ్ డయ్యర్ సారథ్యంలోని బ్రిటిష్ సైన్యం జనంపై విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడ్డారు. ఇది అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు.

సిపిఎం నగర కార్యదర్శి డా॥ బి.గంగారావు ఈ సభకు అధ్యక్షత వహిస్తూ స్వతంత్ర్య పోరాటంలో ఇది ఒక మలుపని దీనిని వ్యతిరేకిస్తూ వేలాదిమంది యువకిశోర్‌లు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నగం ౼కార్యదర్శి ఎమ్.పైడిరాజు, డి.మార్కండేయులు, జె.డి.నాయుడు, వామన మూర్తి, సిపిఐ(ఎం) నగరకార్యదర్శివర్గ సభ్యులు ఎం.జగ్గునాయుడు, ఆర్.కె.ఎస్.వి. కుమార్, బి.జగన్, నగర కమిటీ సభ్యులు ఎమ్.సుబ్బారావు, పి.మణి, వి.కృష్ణారావు మొదలగు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సామజిక న్యాయ పోరాట యోధుడు డా. బి.ఆర్. అంబెడ్కర్



డాబాగార్డెన్స్: భారతరత్న బాబా సాహెబ్ అంబేత్కర్ సామజిక న్యాయం కోసం కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి అని అయన ఆశయ సాధన నెరవేర్చేందుకు రాజకీయ పార్టీ లు కృషి చేయాలనీ పలువురు పిలుపు నిచ్చారు. అంబెడ్కర్ 128 వ జయంతిని పురస్కరించుకొని శనివారం హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, సోషల్ మీడియా క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ అంబెడ్కర్ విగ్రహం వద్ద ఆశయాలతో కూడిన పోస్టర్ ను ఆవిష్కరించారు. మానవహక్కుల కౌన్సిల్ కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు సన్ మూర్తి తమ ప్రతినిధులతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ న్యాయంకోసం పోరాటం చేసిన అంబేడ్కర్ ఆశయాలకు నేడు తూట్లు పొడుస్తూ పలు రాజకీయ పార్టీల నేతలు కులాలను విభజించి పాలించడం ఎంతవరకు సమంజసమన్నారు. భారతదేశ సౌభ్రాతృత్వం, విలువలు పెంపొందించే దిశలో అంబెడ్కర్ రాజ్యాంగ రూపకల్పన చేసారని ఇటువంటి మహోన్నత మానవత్వ విలువలు కలిగిన మనిషి తిరిగి జన్మించడం సాధ్యపడదని అన్నారు. అయన ఆశయాలు నెరవేరడం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలనీ పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మాజీ సైనికుడు కొల్లూమిల్లి శ్రీనివాస్, ప్రతినిధులు మనోరంజన్ ఆచార్య, మెరుగు శౌరి, గుండు అప్పల రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లకు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

### బాధితులకు ఆర్థికసహాయం అందించిన చింతకాయల విజయ్



నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీలోని 1వ వార్డు కలాసీ కాలనీలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి నిప్పు అంటించడంలతో రెండు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. శుక్రవారం అర్థరాత్రి ఒంటి గంట ప్రాంతంలో చెల్లురి వరలక్ష్మి అనే మహిళ ఇంటికి బయట గడియ పెట్టి దుండగులు నిప్పు పెట్టారు. తలుపు పగులకొట్టి బయటకు వచ్చి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు లేచి మంటలను ఆర్పేందుకు ప్రయత్నంచారు. అయితే వరలక్ష్మి ఇంటి నుంచి నిప్పు రవ్వలు పక్కనే ఉన్న షేక్ రంజాన్‌బీబీ ఇంటి పై పడటంతో ఆమె ఇల్లు కూడా దగ్గమైంది. ఇంట్లో సామాన్లు, నగదు పూర్తిగా కాలిపోయి కట్టుబట్టలతో మిగిలారు. చెల్లూరి వరలక్ష్మికి చెందిన రూ.48వేల నగదు, ఇంట్లో సామగ్రి కాలిపోయాయి. మరో బాధితురాలైన షేక్ రంజాన్‌బీబీ సంతల్లో వ్యాపారం చేసుకుంటు జీవనం సాగిస్తుంది. వ్యాపారం నిమిత్తం ఉంచిన లక్ష రూపాయల నగదు, బంగారం సామగ్రి కాలిపోయాయని బాధితురాలు పేర్కొంది. వరలక్ష్మి ఇల్లు కాలిపోతుండగా బయటకు వచ్చిన వారికి నలుగురు వ్యక్తులు పారిపోతున్నారని వరలక్ష్మి తెలిపింది. స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేయగా వారు వచ్చి మంటలను ఆదుపు చేశారు. ఈ సంఘటనపై శనివారం ఉదయం నర్సీపట్నం టౌన్ పోలీసు లకు ఫిర్యాదు చేశారు. అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ పరామర్శించారు. రూ.10వేల నగదు, 25 కేజీల బియ్యం అందజేశారు. పోలీసులు స్పందించి వీలైనంత త్వరగా దుండగులను గుర్తించి అరెస్టు చేయాలన్నారు.

## అర్ధశాస్త్ర విభాగంలో కోనకు పిహెచ్‌డి ప్రదానం



గొలుగొండ: గొలుగొండ రెల్లి వీధికి చెందిన కోన నారాయణరావుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారు ఇటీవల అర్ధశాస్త్ర విభాగంలో 'పిహెచ్‌డి ప్రధానం చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంకి చెందిన అర్ధశాస్త్ర విభాగ అధిపతి డా. కె.మధుబాబు పర్యవేక్షణలో ప్రపంచీకరణ నేపధ్యంలో గిరిజనులు యొక్క సామాజిక-ఆర్థిక, జీవన స్థితుగతులు, ఆంధ్రప్రదేశ్ లోని ఉత్తర తీరప్రాంత జిల్లాలకు సూచన అనే అంశంపై నారాయణరావు చేసిన పరిశోధనకు గాను నాగార్జున యూనివర్సిటీ పిహెచ్‌డి పట్టాను అందజేసింది. ఎంతో వెనుక బడిన రెల్లి(శబరి)కులం నుండి వచ్చిన నారాయణ రావు ఉన్నత విద్యను అభ్యసించి పిహెచ్‌డి పట్టాను అందుకోవడం పట్ల యూనివర్సిటీ అధికారులు, గొలుగొండ ప్రాంత వాసులు, కుటుంబ సభ్యులు కోన నరసింహమూర్తి, కోన లక్ష్మీ, కోమరవోలు చిట్టిబాబు, కోన లక్ష్మణ్ , రాము కోన, సీతారాం కోన, గ్రామ పెద్దలు ఈశ్వర రావు(మాజీ ఎంపిటిసి) బంగా రయ్య, సరమండ వీరబాబులు అభినందనలు తెలిపారు. ఈయన రెల్లికులం నుండి సామాజిక శాస్త్రాలలో పిహెచ్‌డి పొందిన మొట్ట మొదటి వ్యక్తి. ఈయన పరిశోధనలో ప్రపంచీకరణ వలన గిరిజనులు యొక్క సామాజిక, ఆర్థిక, జీవన స్థితిగతులులో అనుకున్నంత మార్పులు రాలేదని, ఆచారాలు సంప్రదాయాలు కనుమరుగవుతు న్నాయని, అభివృద్ధిలో భాగంగా డ్యాంలు, ప్రాజెక్టు లు వలన కొన్ని గిరిజన జాతులు అంతరించిపోయే దశకు చేరుకున్నాయి. అని తన సిద్ధాంత గ్రంథంలో ప్రచురించారు. నారాయణరావు ప్రస్తుతం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, మర్రిపాలెం, విశాఖ పట్నంలో అతిధి సహాయ ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన పలు అంతర్జాతీయ మరియు జాతీయ సదస్సులలో పాల్గని 21 పరిశోధనా పత్రాలు సమర్పించి ప్రచురించారు.

## భీమిలి ప్రజలకు శివసేన అసెంబ్లీ అభ్యర్థి కృతజ్ఞతలు

భీమునిపట్నం: శివసేన అసెంబ్లీ అభ్యర్థి గండికోట రాజేష్ మాట్లాడుతూ ముందుగా ఓటరలకు కృతజ్ఞతలు తెలిపారు. గెలుపు ఓటములు తాత్కాలికమని , రాష్ట్రమంతా ప్రజలు ఓటు వెయ్యడానికి ఎంతో ఇబ్బంది పడ్డారని , ఈవీఎంలు పనిచేయక వృద్ధులు సహితం ఎండలో నిలబడాల్సి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ పార్టీ శివసేన కు ఓటు వేసిన ప్రతిఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని గండికోట రాజేష్ అన్నారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా భీమిలి నియోజకవర్గ ప్రజల సమస్యల పై కృషి చెయ్యడానికి తాను ఎప్పుడూ ముందుంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## సీతారాముల కల్యాణానికి తరలివచ్చిన భక్త జనం

మధురవాడ: మధురవాడ పరిసర ప్రాంతాలల్లో కోదండరాముని కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది, శనివారం అనేక ఆలయాలలో సీతారాముల కళ్యాణం సందర్భంగా స్వామివారికి ప్రేత్యేక పూజలు నిర్వహించారు అలాగే పీఎంపాలెంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి (రామాలయం) ఆలయంలో సీతరాముల కళ్యాణం వేద మంత్రాల నడుమ వేడుకగ నిర్వహించారు స్వామివారి కళ్యాణం అనంతరం సుమారు రొండు వేలమందికి ఆలయ కమిట అన్న సంతర్పణ ఏర్పాటు చేసారు, ఆదివారం ఉదయం 9 గంటలకి శ్రీ స్వామివారి పట్టాభిషేకం జరుపుతామని ఆలయ అభివృద్ధి కమిట సభ్యులు తెలిపారు,

### ఎన్నికల నిర్వహణలో ఈసీ పూర్తిగా విఫలమైనది



భీమునిపట్నం: ఎన్నికల నిర్వహణలో ఎలక్షన్ కమిషన్ పూర్తిగా విఫలమైందని భీమిలి జనసేన అభ్యర్థి పంచకర్ల నాగ సందీప్ అన్నారు. శనివారం భీమిలి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంత దారుణమైన ఎన్నికల నిర్వహణ ఇంతవరకూ తామెప్పుడూ చూడలేదని అన్నారు. చిప్పాడ లోని ఒక పోలింగ్ బూత్ లో ఎమ్మెల్యే కన్నా ఎంపీ అభ్యర్థికి 50 ఓట్లు ఎక్కువ పోల్ అయ్యాయని దాని గురించి ప్రశ్నిస్తే ఎటువంటి సమాధానం లేదని అన్నారు. ఇదంతా చూస్తుంటే కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి మరియు ఎవరికో మేలు చేయాలని ఆలోచన తో ఎన్నికల కమిషన్ వ్యవహరించినట్టు అనిపిస్తోందని ఆయన అన్నారు. మార్పు జనసేన మాత్రమే తేగలదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎర్ని శ్రీనివాసరావు మరియు ఇతర జనసేన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కొత్తకోటలో బాలికలదే పై చేయి

రావికమతం: మండలంలోని కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలికల పై చేయి సాధించారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో బాలికల ఉత్తమ ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరంలో 201 మంది పరీక్షలు రాయగా 85 మంది ఉత్తీర్ణత సాధించారు. ఓకేషనల్‌లో 36 మందికి 15 మంది పాసయ్యారు. బైపిసి విద్యార్థిని గంగులకుర్తి శ్రీనిధి 10 పాయింట్లు సాధించి టాపర్‌గా నిలిచింది.

ఆమె తండ్రి రావికమతం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు, అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 129 మంది పరీక్షలు రాయగా 80 మంది పాసయ్యారు.

ఓకేషనల్‌లో 29 మందికి 23 మంది ఉత్తీర్ణులయ్యారు. జనరల్ కేటగిరిలో ఆర్.సుధారాణి 9.87 పాయింట్లు సాధించగా, నీరజ 8.6, డి.రోహిణి 9.74 పాయింట్లు పొందారు. ద్వితీయ సంవత్సరంలో గత ఏడాది కంటే ఈ ఏడాది ఒక శాతం ఫలితాలు మెరుగు కాగా మొదటి సంవత్సరంలో ఉత్తీర్ణత శాతం బాగా దిగజారిపోయింది. మరుపాక ఏపి మోడల్ స్కూల్‌లో ఇంటర్ ఫలితాల్లో 77శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ జి.కృష్ణవేణి తెలిపారు. 114 మంది పరీక్షలు రాయగా 86 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. వీరిలో 9.79 పాయింట్లతో యు.దివ్య స్కూల్ టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. అలాగే మొదటి సంవత్సరం పరీక్షల్లో 55 మంది హాజరు కాగా 44 మంది ఉత్తీర్ణులయ్యారు.

## అడుగంటుతున్న తాండవ జలాశయం

నాతవరం: తాండవ జలాశయం అడుగండిపోతుంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎండలు విపరీతంగా కాస్తుండటంతో ఈ పరిస్థితి ఏర్పడింది. గతంలో పోల్చుకుంటే ఈ సారి ఎండల ప్రభావం తీవ్రంగా ఉండటం, వర్షాలు కురవకపోవడంతో జలాశయం నీరు అడుగంటిపోతుంది.

బాలల సంక్షేమాన్ని కోరుతూ సీఆర్‌పిఎఫ్ ఆధ్వర్యాని శ్రీ సీతా రామ కల్యాణ మోహొత్సవాన్ని నిర్వహిస్తున్న సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం దంపతులు. తులసిపేట, వినాయక నగర్, రామాటాకీస్, శ్రీనగర్ ప్రాంత ప్రజలు అత్యంత విరివిగా ఇందులో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి బాలలను ఆశీర్వదించారు.



# విజయభాను

## సంపాదకీయం

### జలియన్‌వాలాబాగ్‌కు వందేళ్లు

బ్రిటిష్ సామ్రాజ్యవాద క్రూరత్వానికి ప్రతీకగా నిలిచిన జలియన్‌వాలా బాగ్ ఊచకోత జరిగి వందేండ్లయిన సందర్భంగా, ఈ ఘోర కృత్యానికి బ్రిటన్ క్షమాపణ చెప్పాలన్న వాదన మరోసారి ముందుకువచ్చింది. దీంతో బ్రిటిష్ ప్రధాని థెరీసా మే మొక్కుబడిగా విచారం వ్యక్తం చేశారు. జరిగిన దానికి, కలిగించిన బాధకు మేం తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం అని ఆమె అన్నారు. ఈ నిర్వికారమైన వ్యాఖ్యలో నిరాయుధులపై మిషిన్ గన్‌లతో కాల్పులు జరిపి కనీసం వేయి మం దిని ఊచకోత కోసిన దౌష్ట్యానికి ఇసుమంత పశ్చాత్తాపం లేదు. బ్రిటిష్ మంత్రి ఒకరు ఈ విషయంపై మాట్లాడుతూ ఇట్లా ఎన్నింటికని క్షమాపణ చెప్పు కుంటూ పోవాలన్నారు. ప్రజాస్వామిక విలువల గురించి ప్రపంచానికి ఎన్ని నీతులు చెప్పినప్పటికీ, అప్పుడైనా ఇప్పుడైనా తమ సామ్రాజ్యవాద ప్రయోజనాలను కాపాడుకోవడమే బ్రిటిష్ ప్రభుత్వ లక్ష్యం. అందుకోసం ఎంత దమననీతినైనా ప్రయోగిస్తుంది. ఇప్పటికీ నాటో దళాలలో భాగంగా అమెరికాతో కలిసి బ్రిటిష్ ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా సాగిస్తున్న దాడులు జలియన్‌వాలా బాగ్ ఊచకోతకు తక్కువేమీ కాదు. స్వాతంత్ర్యోద్యమం తెచ్చిన ఒత్తిడి మూలంగా డయ్యర్‌పై కొన్ని శాఖాపరమైన చర్యలు తీసుకున్నప్పటికీ, బ్రిటిష్ పాలకవర్గం దృష్టిలో అత డు కర్తవ్యపరాయణుడే. ఈ ఊచకోత జరిపిన బ్రిటిష్ సైన్యాధికారి రెజినాల్డ్ డయ్యర్ పచ్చి శ్వేతజాత్యహంకారి. ఊచకోత జరిపిన మరుసటి రోజు భారతీయులను హెచ్చరిస్తూ చేసిన ప్రకటన, బ్రిటిష్ యువతిపై దాడి జరిగిన వీధిలో ప్రజలు (నడువకుండా) పాకుతూ వెళ్ళాలని ఆదేశాలు జారీచేయడం ఆయనలోని ఉన్మాదాన్ని వెల్లడిస్తున్నది. తెల్లవాళ్ళపై దాడులు జరిగాయనే కారణాన్ని బ్రిటిషర్లు చూపుతున్నప్పటికీ, ఆ దాడులకు కారణం కూడా అంతకుముందు ప్రభుత్వం జరిపిన కాల్పులే. రౌలట్ చట్టం మూలంగానే ప్రజలలో నిరసన పెల్లుబికింది. జలియన్‌వాలా బాగ్ అమానుష చర్య డయ్యర్‌ను జీవితమంతా వెంటాడింది. అయి నా ఆయనలో అణువంత కూడా పశ్చాత్తాపం లేదు. మరణశయ్యపై ఉన్నప్పుడు కూడా తన చర్యను సమర్థించుకున్న హీనచరితుడు రెజినాల్డ్ డయ్యర్. పైకి ఎంతో సంస్కారపూరితంగా కనిపించే భారతదేశంలోని బ్రిటిష్ సమాజం బహిరంగంగా లోపాయికారిగా డయ్యర్ క్రూరత్వానికి బాసటగా నిలిచింది. అతడి కోసం చందాలు వసూలు చేయడం, ఖడ్గాన్ని బహూకరించి సన్మానించడం వారి ఆధిపత్య, క్రూర మనస్తత్వానికి సూచికలు. అప్పటివరకు ఏదో రూపంలో బ్రిటి ష్ పాలనతో మమేకమైన భారతీయ శిష్టవర్గం కూడా ఈ దాడి తర్వాత కొంతదూరం జరుగక తప్పలేదు. జలియన్‌వాలా బాగ్ ఊచకోతకు పథకం వేసింది, ఆ తర్వాత సమర్థించింది పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న మైకెల్ ఓ డ్వయర్. అతడిని ఉధమ్‌సింగ్ అనే పంజాబ్ యువకుడు లండన్‌లో కాపుకాసి కాల్చిచంపాడు. జలియన్‌బాగ్ ఊచకోత పంజాబీయుల స్వాభిమానాన్ని ఎంతగా దెబ్బతీసిందో ఈ ప్రతీకార హత్య ను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఈ ఊచకోత నేపథ్యం కూడా గమనించదగినది. అంతర్జాతీయ పరిస్థితులు, భారతదేశ పరిస్థితులు బ్రిటిష్ సామ్రాజ్యవా దం భయపడే పరిస్థితులను సృష్టించాయి. అనేక ఉద్యమాలు వెల్లువెత్తుతున్న దశ ఆ తర్వాత 19 40 దశకం వరకు కనిపించింది. అయినా జలియన్‌వాలా బాగ్ ఉదంతం తర్వాత గాంధీ నాయకత్వం బలపడటం ఆశ్చర్యకరమే. అప్పటికే 1915లో మితవాద నాయకుడు గోఖలే కోరికపై భారత్ చేరుకున్న గాంధీ క్రమంగా కాంగ్రెస్‌కు, స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించారు. వందేండ్ల కిందటి ఘోర కృత్యానికి బ్రిటిష్ ప్రభుత్వాన్ని క్షమాపణ చెప్పమని అడుగడం అవసరమా? చరిత్రలో ఎంత మంది రాజులు పరిపాలించలేదు, ఎన్ని దాడులు జరుగనూ లేదు. అంద రూ వచ్చి క్షమాపణలు చెబుతారా అనే వాదనలు కొందరు చేస్తుంటారు. ఈ సందర్భంగా బ్రిటన్ విదేశాంగ మంత్రి ఒకరు వెల్లడించిన అభిప్రాయం కూడా గమనార్హమైనది. భారత్‌తో మా ఆధునిక సంబంధం ఇరుపక్షాల శక్తులను కూడగట్టడానికి భవిష్యత్తుపై కేంద్రీకరించినది. అయితే ఇరుదేశాల భవిష్యత్తు కొంత గతం పునాదిగా కూడా ఏర్పడినది అని పేర్కొన్నారు. కానీ భారత్‌తో భవిష్యత్ సంబంధాలను నిర్మించుకోవాలనుకుంటున్న బ్రిటన్ గత ఘోరాలకు క్షమాపణ చెప్పడం కనీస సంస్కారం. వర్తమానంలో ప్రాధాన్యం ఉన్నప్పుడే చరిత్రకు సంబంధించిన అంశాలు చర్చనీయాంశాలు అవుతాయి. భారత దేశంలో పాశ్చాత్య ఆధిపత్యం ఇంకా ఎన్నో రూపాలలో కొనసాగుతున్న నేపథ్యమే జలియన్‌వాలా బాగ్ ఘోరకృత్యానికి క్షమాపణలు చెప్పాలన్న వాదనను బలోపేతం చేసింది. సామ్రాజ్యవాదం కొత్త రూపాల్లో ముంచెత్తుతున్నప్పుడు, మనం ఇంకా జలియన్‌వాలాబాగ్‌కు క్షమాపణల దగ్గరనే ఆగిపోకూడదు.

## బీజేపీ మద్దతు పార్టీలకు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలి

### : పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి



యానాం : ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్న బీజేపీ మరియు మద్దతు పార్టీలకు జరగనున్న ఎన్నికలలో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. యానాంలో పుదుచ్చేరి పార్లమెంటు నియోజకవర్గానికి ఈ నెల 18న జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్, డిఎంకె పార్టీల ఉమ్మడి అభ్యర్థి వి.వైద్యలింగంకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రజా సంక్షేమానికి అడ్డుకునేవారు ప్రజలను ఓటు అడిగే అర్హత వారికి లేదన్నారు. వారి పదవి కాంక్షలో మాత్రమే ఎన్నికలలో ప్రచారం చేస్తున్నారని, ప్రజాహితం వారికి లేదన్నారు. పేదలకు ఇచ్చిన బియ్యం సరఫరాను నిలిపివేస్తే ప్రతిపక్ష నాయకులు అసెంబ్లీలో మాట్లాడటం లేదని, అలాగే గవర్నర్‌ను నిలదీయలేదన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ వలనే సాధ్యమవుతుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతి ఒక ఓటరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించుకోవలసిన బాధ్యత వుందన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సీఎం వి.వైద్యలింగం విజయం సాధిస్తే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కేంద్రమంత్రి అవుతారన్నారు.

ఎన్‌ఆర్ కాంగ్రెస్ అభ్యర్థికి అనుభవం లేదని, గతంలో ఎన్నికైన ఎన్‌ఆర్ కాంగ్రెస్ ఎంపీలు అభివృద్ధికి దూరంగా వున్నారని, గెలిచిన తరువాత 5సం॥ రాలులో ఎప్పుడూ యానాం రాలేదన్నారు. యానాంలో వున్న నాయకులు ఎన్నికల సమయంలో వస్తారని, మరలా కనిపించరని అటువారికి ఓటు వేయద్ద న్నారు. ఈ ప్రచారంలో దరియాలతిప్ప, సీతారామనగర్, దొమ్మేటి పేట, పురంపేట, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంట్లకు భారత్ ప్రతిభారత్న అవార్డు

### పలువురు ప్రముఖుల చేతులమీదుగా హైదరాబాద్‌లో స్వీకరణ



విశాఖపట్నం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణా రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ, భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి హైదరాబాద్ రవీంద్రభారతిలో ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను అవార్డులతో ఘనంగా సత్కరించారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబుకు భారత్ ప్రతిభారత్న అవార్డును బహుకరించారు. తెలంగాణ రాష్ట్ర శాసనమండలి పూర్వపు ఛైర్మన్ కె. స్వామిగౌడ్, మాజీ గవర్నర్ కె. రోశయ్య, ప్రముఖ సామాజిక వేత్త ఎ. విజయ్‌కుమార్‌తో పాటు పలువురు సినీ రాజకీయ ప్రముఖులు ఈ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా విశాఖ నగరానికి చెందిన గంట్ల శ్రీనుబాబును జర్నలిజం సేవరంగంలో భారతప్రతిభారత్న అవార్డుతో వీరంతా సత్కరించి ఆయన సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ ఇప్పటివరకు 3 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అవార్డులు, 5 జాతీయ అవార్డులతో పాటు అనేక పురస్కారాలు స్వీకరించడం జరిగిందన్నారు. ఇవి విశాఖ జర్నలిస్టులకు అంకితమిస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

## 15 తర్వాతే టీఎస్ ఇంటర్ ఫలితాలు!

హైదరాబాద్: ఇంటర్మీడియట్ ఫలితాలు ఈ నెల 15 తర్వాత వెల్లడికానున్నాయని తెలిసింది.

ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉన్నా, ఫలితాల్లో పొరపాట్లు లేకుండా సమాచారాన్ని సరిచూసు కుంటున్నారు. ఏపీ ఫలితాలు విడుదలైనందున.. పోటీ పడటం కంటే తప్పులు లేకుండా ఫలితాలివ్వడమే ముఖ్యమని ఇంటర్ బోర్డు కార్యదర్శి అశోక్ భావిస్తున్నారు. ఇటీవల విద్యాశాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి సైతం ఇంటర్‌బోర్డుకు వచ్చి ఫలితాల పరిస్థితిని తెలుసుకున్నారు. ఈక్రమంలోనే ఎటువంటి తప్పులు జరగకుండా ఫలితాలు ఇచ్చేందుకు జేఎన్‌టీయూహెచ్ పరీక్షల విభాగం సంచాలకుడు ఆచార్య కామాక్షి ప్రసాద్ సలహాలు కూడా స్వీకరిస్తున్నట్లు తెలిసింది.

## కవి సమయం

### మధుర భాషణం

మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం
ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట
వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం
జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి
ప్రేమతో కూడిన మధురమైన పలుకులు
నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి
మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు
అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు
కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి
మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును
మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు
మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం
అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు
ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు
మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం
మహనీయిలుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం

కవిత రచన :
సి . ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : చైత్ర , తిథి : నవమి ఉ.6.28; దశమి తె.4.04; ఆశ్లేష రా.తె.3.16; సా.వ.4.48ల 6.17.

ఆదివారం 14-04-2019

**మేషం** : మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కా రమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజ యాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్య వేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతత్రతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విష యాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

## స్వామి కన్నా నామమే మిన్న

### సంకీర్తన



అయోధ్యా నగరంలో శ్రీరామచంద్ర భగవానుడు రాజ దర్బారులో విరాజిల్లుతున్నాడు. దేవర్షి నారదుడు, విశ్వా మిత్రుడు, వశిష్ఠాది మహర్షులెందరో ఉన్న ఆ సభలో ఒక ధార్మిక విషయం మీద చర్చ కొనసాగుతోంది. ఉన్నట్టుండి నారద మహర్షిభగవంతుడు గొప్పవాడా? భగవన్నామం గొప్పదా? అన్న సమస్యను లేవనెత్తాడు. దానిపై అక్కడ వాగ్వివాదం చెలరేగింది. కాలం గడుస్తున్నదే గాని ఋషి గణం ఒక నిర్ణయానికి రాలేకపోయారు. అదే సమయంలో హనుమంతుడు ఆ సభలోకి అడుగుపెట్టాడు. అతన్ని చూడగానే దేవర్షి మదిలో ఓ ఆలోచన మెరిసింది. వెంటనే ఆయన వాయు పుత్రుని వద్దకెళ్ళి, మహావీరా! ఇప్పుడు నీవు శ్రీరామునితోబాటు ఋషి వర్యులందరికీ నమస్కరించు. ఒక్క విశ్వామిత్రునికి మాత్రం నమస్కరించవద్దు. కారణం తర్వాత చెబుతాను అన్నాడు. నారదుని మాట కాదనలేక ఆయన చెప్పినట్టు చేశాడు హనుమ. విశ్వామిత్ర మహర్షి మనస్సు చివుక్కుమంది. అది కనిపెట్టిన నారదుడు ఒక్క అంగలో విశ్వామిత్రుని చెంత చేరి, మహర్షీ! హనుమంతునికి ఎంత గర్వమో చూశారా? నిండు సభలో మీకు తప్ప అందరికీ నమస్కరించాడు. మీరు తక్షణం అతడిని శిక్షింపజేయాలి! అన్నాడు.

దాంతో విశ్వామిత్రుడు అగ్నిహోత్రుడయ్యాడు.

ఆయన శ్రీరాముని సమీపించి, రాజా! నీకళ్ళెదుటే ఆంజనేయుడు నన్ను ఘోరంగా అవమానించాడు. కనుక రేపు సూర్యుడు అస్తమించే లోగా నీ చేతులతో అతనికి మరణదండన విధించాలి! అని ఆజ్ఞాపించాడు. శ్రీరాముడు నిశ్చేష్టుడయ్యాడు... అనన్య భక్తుడైన మారుతికి మరణదండన విధించడమా?... ఇది తనకు సాధ్యమయ్యే పనేనా... ఏమిటీ సంకట పరిస్థితి?... చాలాసేపు మథనపడి చివరకు గురువాజ్ఞ పాటించక తప్పదని నిర్ణయించుకున్నాడాయన. ఈ విషయం కొద్దిసేపట్లోనే నగరమంతా వ్యాపించింది. హనుమంతునికి మహాదుఃఖం కలిగింది. నారదుని చూస్తూ దేవర్షీ! మీరు చెప్పినట్టు చేసినందుకు ఇదా ఫలితం? భగవానుడు రేపు నన్ను వధిస్తాడు. ఇప్పుడు నేనేం చెయ్యాలి? అన్నాడు రుద్ధమైన కంఠంతో. అప్పుడు నారదుడు హనుమంతా! భయపడకు.

రేపు బ్రహ్మ ముహూర్తంలో సరయూ నదిలో స్నానంచేసి, చేతులు జోడించి శ్రీరామ జయ రామ జయ జయ రామ అని జపించు. విశ్వాస పూర్వకంగా చెబుతున్నాను. నీకెటువంటి ప్రమాదం జరగదు! అని అభయమిచ్చాడు. మరునాడు సూర్యోదయానికి పూర్వమే హనుమంతుడు సరయూ నదీ తీరానికి వచ్చాడు. స్నానమాచరించి నారద మహర్షి చెప్పిన విధంగా రామనామాన్ని జపించసాగాడు. జరగబోయే సంఘటన తిలకించడానికి మహర్షులతోబాటు అశేష జనం అక్కడికి వచ్చారు. శ్రీరాముడు హనుమంతునికి కొంత దూరంలో నిలబడి, కరుణార్ద్ర దృష్టితో చూస్తూ, అనిచ్ఛాపూర్వకంగానే అతడిపై బాణాలను వర్షింప సాగాడు. అలా సూర్యాస్తమయం వరకూ శ్రీరాముడు బాణాలు వర్షింపజేస్తున్నా ఏ ఒక్కటీ శ్రీ రామనామం జపిస్తున్న మారుతిని బాధించలేకపోయింది. కుంభకర్ణాది మహారాక్షసులను వధిం చడంలో ఉపయోగించిన భయంకరాస్త్రాలు కూడా నిరుప యోగమయ్యాయి.

ఇలా కాదని శ్రీరామ భగవానుడు బ్రహ్మాస్త్రాన్ని ఎత్తాడు. హనుమ చిరునవ్వుతో శ్రీరాముని చూస్తూ ఆత్మసమర్పణ చేసి, పూర్ణభావంతో ఆయన నామాన్ని జపిస్తూ స్థిరచిత్తంతో నిలబడి పోయాడు. పరిస్థితి గమనించిన నారదుడు విశ్వామిత్రుని చూస్తూ, మహర్షీ! ఇక మీరు మారుతిపై కోపాన్ని ఉపసంహరించుకొని బ్రహ్మాస్త్ర ప్రయోగాన్ని నివారించండి. ఇప్పటికే శ్రీరాముడు అలసి పోయి ఉన్నాడు. ఇక్కడున్న అశేష జనవాహినితో పాటు మీరుకూడా శ్రీరామ నామ మహిమను ప్రత్యక్షంగా చూశారు కదా! అన్నాడు చిరుదర హాసంతో. భగవంతుని కంటే భగవన్నామమే మిన్న అయి నదని విశ్వామిత్రునితోపాటు అక్కడున్న యావన్మందికీ అర్థమైంది. అది నిరూపించడానికే నారదుడీ గొడవను సృష్టించాడని తేట తెల్లమైంది...

విశ్వామిత్రుడు శ్రీరాముని చేత బ్రహ్మాస్త్ర ప్రయోగాన్ని విరమింపజేశాడు. ఆనందంతో వచ్చి వాయుపుత్రుడు తన ప్రభువు చరణకమలాలపై వ్రాలిపోయాడు. పిమ్మట విశ్వామిత్రునికి ప్రణమిల్లాడు. ప్రసన్న వదనంతో విశ్వామిత్ర మహర్షి హనుమను ఆశీర్వదించి- సంపూర్ణ శ్రద్ధాభక్తులతో శ్రీరామనామాన్ని జపించేవారికి సర్వపాపాలు హరించబడతాయనీ, సకల శుభాలు కలుగుతాయని ప్రవచించాడు. అందుకే అడుగడుగునా ఈ కలియుగంలో పాపా రాశులే కనబడుతున్నా సరే శ్రీరామ నామాన్ని జపిస్తే చాలు ఆ పాపరాశులు మనలను అంటవు. నిరంతరమూ రామనామంతో మనసు, తనువు పులకించేలా జపం చేయగలగాలి. సరే ఎపుడైనా భగవంతుని నామాన్ని మాత్రం వదలరాదు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

ప్లాట్లు అమ్మకంనకు గలవు
సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

# అంబేద్కర్‌కు ఘన నివాళి


అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

రోలుగుంట : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కెవిపిఎస్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళుఅర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్, కెవిపిఎస్ నాయకులు చిరంజీవి మాట్లాడుతూ అంబేద్కర్ వల్ల భారత దేశంలో 18 సంవత్సరాలు దాటిన వారందరికీ ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. అలాగే మహిళలు, కార్మికులు. వెనక బడిన వర్గాల వారు వారి కోసం అనేక హక్కులు కల్పించారన్నారు. అలాగే భారతదేశంలో వెనుకబడిన వారు స్వేచ్ఛగా జీవిస్తున్నా రంటే అంబేద్కర్ కృషి ఎనలేనిదన్నారు. అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకి వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, సురేష్, గోవిందు, భాను విష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ



విశాఖపట్నం : డాబా గార్డెన్స్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం బుల్లయ్య కాలేజీ అంబేద్కర్ భవన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సొసైటీ అధ్యక్షుడు కళ్యాణరావు కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున తదితరులు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్పతనాన్ని కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ కరాటే ఫైటర్, దళిత నేత, నీలాపు శ్రీనివాసరావు మాట్లాడుతూ అంబేద్కర్ జన్మదినమే ఎస్సీ ఎస్టీ బీసీ దేశంలోని అన్ని వర్గాలకు గొప్ప పండగ తినమని ఈ సందర్భంగానే అంబేద్కర్ జన్మదినం ఏప్రిల్ 14, 2019 నుంచి వచ్చే సంవత్సరం ఏప్రిల్ 14, 2020 వరకు క్యాలెండర్ను రూపొందించా మన్నారు. దేశానికి రాజ్యాంగం అందించిన గొప్ప నేత అంబేద్కర్ అని నీలాపు శ్రీనివాసరావు కొనియాడారు అంబేద్కర్ చలవవల్లనే ప్రస్తుతం ఎందరో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి ఉన్నా రన్నారు. భారతదేశం ఉన్నంతవరకు అంబేద్కర్ అందరి గుండెల్లో ఉంటాడు అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల దళిత నేతలు తదితరులు పాల్గొని అంబేద్కర్ కు ఘనంగా జయంతి పూలమాలలను అర్పించారు.

# 14 అడుగుల నాగుపాము హతం



నాతవరం : 14 అడుగుల నాగుపామును గ్రామస్థులు హతమార్చారు. శనివారం సరుగుడు గ్రామ శివారులోని పొలం పనులు చేస్తుండగా సుమారు 14 అడుగుల నాగుపాము కంటపడింది. దీంతో అక్కడే ఉన్న గ్రామస్థులు పరుగులు పెట్టారు. దీంతో గ్రామస్థులు కొంత మంది దాన్ని హతమార్చారు. నాగుపాము 14 అడుగులు ఉండటంతో గ్రామస్థులు చూసి ఆశ్చర్యపోయారు.

# ఓటర్లకు సీతారాం కృతజ్ఞతలు



అనకాపల్లి : తాజాగా జరిగిన ఎన్నికల్లో జై అనకాపల్లి సేనకు అండగా నిలిచిన ఓటర్లందరికీ స్వతంత్ర అభ్యర్థి కొణతాల సీతారాం కృతజ్ఞతలు తెలిపారు. బహుముఖ పోటీ జరిగిన ఈ ఎన్నికలు ఇంత ప్రశాంతంగా ముగిసేలా అధికారులు చూపిన శ్రద్ధ పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎవరు గెలిచినా సరే రాజకీయాలకు అతీతంగా ప్రజలకు పూర్తి స్థాయి సంక్షేమ ఫలాలు అందజేసి చిత్తశుద్ధితో పాలించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే సందర్భంగా సీతారాం అనకాపల్లి నియోజకవర్గ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ ప్రక్రియ

పెద్దాపురం : ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించిన నాటి నుండి ఏప్రిల్ 11 వరకు క్షణ,క్షణం పార్టీల నాయకులకు, ప్రభుత్వ అధికారులకు ఉత్కంఠతో కాలం గడపవలసి వచ్చినది. పోలింగ్ పూర్తి అయిన తరువాత అందరూ ఊపిరి పీల్చుకుని, ఫలితాలకై నిరీక్షించవలసి వచ్చినదని అంటున్నారు.

పెద్దాపురంలో టీడీపీ, వైయస్ఆర్‌సీపీ, జనసేన ప్రధానమైన మూడు పార్టీల మధ్య త్రిముఖ పోటీ తీవ్రంగా జరిగినదని చెప్పవచ్చు. ఓటర్లు గల కాలం కంటే ఈసారి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కుఅని, తప్పనిసరిగా వినియోగించుకోవడానికి గంటల తరబడి వేచి ఉండడం, ముఖ్యంగా మహిళలు, ఒకసారి పోలింగు బూత్‌కి వచ్చిన తరువాత తమ ఓటు వేసిన తరువాతనే తిరిగి వెళ్ళడం అందరికి ఆశ్చర్యం కలిగించినది.

పెద్దాపురం పట్టణంలో గల 90 బూత్‌లలో ఓటర్లు తమ మనోగతం, కనీసం చివరి సమయంలో కూడా వెల్లడించకుండా, రహస్యంగా ఉంచి, తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్ని సందర్భాలలో ఓటు హక్కు వినియోగంపై వారికి ఉన్న అవగాహనకు ఆశ్చర్యం కలిగించక తప్పలేదు. అందరూ, పార్టీల ప్రతినిధులు, ప్రజలు, ప్రలోభాలకు అతీతంగా ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సమయం 6 గంటల తరువాత బూత్‌లో గుర్తించబడిన ఓటర్లు రాత్రి 9 గంటల వరకు ఓటు వేయడం, ఓటింగు శాతం 81శాతం వరకు రావడం అందరికి ఆశ్చర్యం కలిగించినదని చెప్పక తప్పదు. ఓటు వేసే విధానాన్ని బీఎల్ఓలకు, రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్డీవో 3 నెలల నుండి నిరంతరం శిక్షణ ఇచ్చి, వారితో ఓటర్లకు, ఓటు వేసే విధానం చేరవేయడంతో, పట్టణంలో గల ప్రతి ఓటరు తమ ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలన్న పట్టుదల వారిలో ప్రస్ఫుటంగా కనిపించడం సంతోషకర విషయం. దీనికి తోడు బూత్‌లలో ఏ విధమైన అవాంఛనీయమైన చర్యలకు తావు లేకుండా, రాకుండా పోలీసులు పటిష్టమైన బందోబస్తు చర్యలు, పోలింగులకు ఎంతో సహకరించినవని చెప్పవచ్చు. వివిధ ప్రాంతాలకు విధులు నిర్వహించడానికి వచ్చిన అధికారులు, ఎంతో సమన్వయంతో ప్రశాంతంగా ఓటర్లకు, ఓటింగు విధానం వివరించి పోలింగుకు సహకరించడం అందరికి ఆశ్చర్యకరమైన విషయంగా చెప్పవచ్చు. పెద్దాపురంలో 81శాతం ఓటింగు ఇంత ప్రశాంతంగా జరగడం ఇదే మొదటిసారి కావడం, పోలింగు అబ్జర్వర్స్‌కి అందరూ సహకరించడం గర్వించదగిన విషయం.

# వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు



పరవాడ : పరవాడ మండలములో శనివారము శ్రీరామనవమి వేడుకులు ఘనంగా నిర్వహించారు. వెన్నలపాలెంలో బండారు సత్యనారాయణమూర్తి తాణాంలో జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాధరావు, ఎంపిటిసిసభ్యులు కన్నూరుదేవి, కన్నూరు వెంకటరమణ, చీపురపల్లిలో ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, పరవాడలోమాజీసర్పంచ్ చుక్కరామునాయుడు,ఎంపిటిసిసభ్యులు పైల శ్రీనువాసురావు, సిరపురపు అప్పల నాయుడు, పైల పోతినాయుడు రామునివారికి ప్రత్యేక పూజలు చేశారు. వాడ వాడలా శ్రీరాముని వారికళ్యాణముఅత్యంత వైభవంగా జరిగింది. అనంతరముకోలాటములు,చిటికిలు భజనలుతో శ్రీరామున్ని గ్రామ పురవీధిల్లో అనుపుత్సోవము ఘనంగాజరిగింది. ఈ కార్యక్రమంలో పైలరామారావు, పైలమదు, వ్రి పరిదేశి నాయుడు, రొంగలి గోపాలకృష్ణ, పైలరామచంద్రరావు, రెడ్డిశ్రీను వాసురావు, పైల హరేష్, చిరికి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# యలమంచిలి మున్సిపాలిటీలో అశ్రద్ధ ప్రజా ఆరోగ్యానికి ముప్పు



యలమంచిలి : యలమంచిలి మున్సిపాలిటీలో అశ్రద్ద ప్రజా ఆరోగ్యానికి ముప్పు, యలమంచిలి పట్టణంలో ప్రధాన రోడ్లు, డ్రైనేజీలు ఆధునికీకరణకు నోచుకోలేదు. చెత్త తొలగించక పోవడంతో మురుగునీరు పారుదలకు అటంకం కలుగుతుంది. ప్రధాన డ్రైనేజీలైన యానాద్రి కొలనీ, మధురానగర్, కాకివాని వీధి, ధర్మవరం, నాగేంద్ర కొలనీల్లో ఉన్న డ్రైనేజీలలో మురుగునీటి నుంచి వచ్చే దుర్వాసనతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అయితే వచ్చేది వర్షాకాలం కావడంతో దోమలు విజృంభిస్తుయని పలువురు అరోపిస్తున్నారు. ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారు. ఇళ్లు, వ్యాపార సంస్థ భవనాలు నిర్మించినప్పుడు నిబంధనలు పాటించకపోవడం వల్ల మురుగునీరు పారుదలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రధానంగా ఇంటి నిర్మాణాలు చేపటే వారిలో కొంద మంది నిర్మాణ సామగ్రి రోడ్లపైనే రోజులు తరబడి ఉంచడంతో రాకపోకలకు అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# అనుమానాస్పదంగా ఒకరు మృతి


రావణాపల్లి రిజర్వాయర్ పంట కాలువలో మృతదేహం

గొలుగొండ : మండలంలోని చీడిగుమ్మల, జి.కొత్తూరు గ్రామాల మధ్యలో గల ఆర్అండ్‌బి తారు రోడ్డుకు, రావణాపల్లి రిజర్వాయర్ పంట కాలువకు ఏర్పాటు చేసిన మదుంపై నుంచి ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడని ఎస్సై ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ విషయమై స్థానికులు శనివారం సమాచారం తమకు ఇవ్వడంతో నర్సీపట్నం రూరల్ సిఐ ఎల్.రేవతమ్మతో పాటు తను పరిశీలించామన్నారు. మృతుడు నంబరి రమణ(40) గొలుగొండ మండలం ఎరకంపేట గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు.

ఈ వ్యక్తి మద్యం మత్తులో మదుంపై నుంచి జారి పడి ఉండవచ్చుననే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం మృతుని బంధువులకి అప్పగించినట్లు తెలిపారు.

# లంకెలపాలెంలో ట్రాఫిక్ అవుట్ పోస్టుప్రారంభం



పరవాడ: జివిఎమ్‌సి యాభైఅరోవవార్డు పరిధి లంకెలపాలెం కూడలిలో పి.యల్.ట్రాన్స్ పోర్టువారి ఆర్థిక సహాయంతో ట్రాఫిక్ అవుట్ పోస్టును ఏర్పాటు చేశారు. ఈ ట్రాఫిక్ అవుట్ పోస్టును ట్రాఫిక్ సిఐ రాము చేతులు మీదుగా శనివారము ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, ఎస్ఐ.వెంకట్రావు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొడవలకు దిగితే రూ.25 వేలు జరిమానా!

యానాం : బైండోవర్ కేసులు జాబితాలో ఉన్నవారు ఏమైనా గొడవలకు దిగితే రూ.25వేలు జరిమానా లేదా జైలు విధిస్తామని పరిపాలనాధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి శివరాజ్ మీనా తెలిపారు. ఎన్నికల పోలింగ్ సమయంలో ప్రచారంలో ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘన చోటు చేసుకుంటే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికలలో చోటు చేసుకున్న హింసాత్మక ఘర్షణలు సంఘటనలు నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సమస్యాత్మక గ్రామాలు సావిత్రినగర్, గిరియంపేట, కనకాలపేట నాయకులలో శాంతి సమావేశాలలో తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. ఏప్రిల్ 18న ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో వచ్చి 5 రోజులు ఎలాంటి గొడవలు, కొట్లాటలు లేకుండా శాంతియుతంగా వ్యవహరించాలని నాయకులకు సూచించారు. అల్లర్లకు పాల్పడే వారెవ్వరైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐ ఆర్.భక్త వత్సలం, ఎస్పీ ఎం.సురేష్, లోక చంద్రరావు, టి.ఎస్.రాజేశ్వరరావు, కొన కొండబాబు, ఎన్ఆర్. కాంగ్రెస్ ప్రతినిధి శ్రీమంతుల శ్రీధర్, వెంకటేశ్వర్లు, శ్రీను, బలరాం, పోలీసులు తదితరులు పాల్గొన్నారు. కేంద్రపాలితమైన పుదుచ్చేరికి స్టేట్‌హుడ్ సాధనే లక్ష్యం కాంగ్రెస్, డిఎంకె పార్టీల వలనే సాధ్యమని డిఎంకె పార్టీ అధ్యక్షులు వి.వైద్య లింగం, కె.వెంకటేషన్‌లకు మద్దతుగా ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండు పార్టీలు తమ ఎన్నికల హామీలలో స్టేట్‌హుడ్ సాధన గురించి వివరించారు.

# ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 96 శాతం ఉత్తీర్ణత

గొలుగొండ : సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2018-2019 ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 96శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ బలరాం తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి 72 మంది విద్యార్థులు హాజరు కాగా 69 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

# ఉచితంగా విజ్ఞాన గేమ్స్

విశాఖపట్నం: ప్రముఖ విద్య మరియు సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సంస్థ అయిన 'సాధన అకాడమి' వారు విద్యారంగంలో మొట్ట మొదటిసారిగా అభివృద్ధి పరిచిన విజ్ఞాన-వినోదపు గేమ్స్‌ను 'సమ్మర్ క్యాంపు' ద్వారా ఉచితంగా నేర్పించాలని 'ఉచిత అవగాహన' సదస్సును ఈనెల 15వతేదీ నుండి వారంరోజులుప ఆటు ఏర్పాటు చేసినట్లు సంస్థ యాజమాన్యం విలేకరుల సదస్సులో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సదస్సుకు పిల్లలు తమ తల్లిదండ్రులతో హాజరైనట్లయితే వారి వారి తరగతులను బట్టి అర్హులైన వారందరికి అడ్మిషన్లు ఇవ్వబడతాయి. ఈ సదస్సుకు హాజరైన వారికి ఈ 'సమ్మర్ క్యాంపు' ద్వారా పిల్లలకు అటు ఎలా నేర్పిస్తారో వివరించడం, ఈ గేమ్స్ ద్వారా ప్రయోజనాలు వివరిస్తారు. ఈ కాలంలో అందరూ టివిలకు, మొబైల్ ఫోన్లకు అలవాటు పడి సమయాన్ని వృథాపరుచుకుని, అనేక రకములైన వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ గేమ్స్ ద్వారా పిల్లలు తమ తమ తరగతులలో బోధించే పాఠ్యాంశాలను సులభంగా ఆట ద్వారా నేర్చుకోగలుగుతారు. ఈ విధమైన ఆటలు మా సంస్థలో ప్రపథంగా అభివృద్ధి పరిచి ప్రజలందరికి అందుబాటులోకి తీసుకునివచ్చి వారిని ప్రయోజకకులను చేయాలనే ధృడ సంకల్పంతో దీనిని ఉచితంగా పిల్లలకు (విద్యార్థులకు) అందించడము చేస్తున్నామని సంస్థ ఛైర్మన్ ఇ.సత్యానందకుమార్ విలేకర్లకు తెలిపారు. మరిన్ని వివరములకు రామలక్ష్మి ఎస్టేట్స్ దగ్గర ఉన్న సాధన అకాడమీకి వచ్చి గాని, ఫోన్ ద్వారా గాని వివరాలు తెలుసుకోవచ్చును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 8500786777, 7036024338.

**నోటీసు ( I.A.నోటీసు)**

**మహారాజశ్రీ చోడవరం IX అడిషినల్ అండ్ సెషన్స్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు**

**IA 195/2018 in AS 163/2012**

పొసిన మోహనరావు ...పిటిషనర్లు-అప్పిలెంటు
పొసిన అమ్మాజి & వగైరాలు ...రెస్పాండెంట్లు

To
6వ రెస్పాండెంటు
పొసిన లక్ష్మి
W/o.శ్రీనివాసరావు
సా॥ నరసింగరావు, పెద కలవలపల్లి గ్రామం, రాంబిల్లి మండలం

పై నెంబరు పిటిషను పరిహారములు కోరుచూ పిటిషను దాఖలు చేసినందున యిందు విషయమై మీకు ఎట్టి ఆక్షేపణలు యున్న 2019వ సంవత్సరం **ఏప్రిల్ నెల 26వతేదీ ఉదయం 10 గంటలకు** వాయిదా వున్నందున పై కోర్టు ముందు ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరయి కోర్టు వారితో మనవి చేసుకొనవలసినది. లేని యెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయు దురని తెలియజేయడమైనది.

**B.V.D.Jagannadha Rao**
**(Advocate for Petitioner/Plaintiff)**
**Chodavaram.**

# వైభవంగా సీతారాముల కల్యాణం





అనకాపల్లి : స్థానిక గవరపాలెంలో పెదరామస్వామి ఆలయంలో శనివారం సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు దాడి రత్నాకర్. అచ్యుత దంపతులు పాల్గొని సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. వేదపండితుల మంత్రోశ్చరణల మద్య కనుల పండుగగా కళ్యాణం నిర్వహించారు. ప్రత్యేక పూజలు జరిపారు. తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేసారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, దాడి జగన్ ప్రభాకర్, దాడి జయవీర్ దంపతులు, వైసీపీ పార్లమెంట్ అభ్యర్ధి డాక్టర్ సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు, అసెంబ్లీ అభ్యర్ధి గుడివాడ అమర్‌నాథ్ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణం తిలకించారు. అనంతరం ప్రసాద వితరణ చేసారు.

# అంగరంగ వైభవంగా రత్నగిరి రాములోరి కళ్యాణం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారు నెలవైయున్న రత్నగిరిపై శ్రీరామ నవమి సందర్భంగా లోక కళ్యాణార్థం రత్నగిరి క్షేత్రపాలకులైన శ్రీ సీతారామచంద్రుల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సత్యదేవుని వార్షిక కళ్యాణవేదికపై వివిధ రకములైన సుగంధ భరిత పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన సింహాసనంపై నూతన వధూవరులైన శ్రీ సీతారామచంద్రులను ఆశీనులు గావించారు.ఈ వివాహానికి పెద్దలుగా వ్యవహరించిన సత్యదేవుడు అనంతలక్ష్మి అమ్మవార్ల సమక్షంలో దేవస్థానం ప్రధాన అర్చకస్వాములు కొండవీటి. సత్యనారాయణ, కోట.శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పురోహితులు నాగాభట్ల కామేశ్వర శర్మ,ముత్య. సత్యనారాయణ శర్మ , మరియు వేదపండితులు కపిలవాయి. రామశాస్త్రి, ముష్ఠి.కామశాస్త్రి తదితర పండితులు ముందుగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం , రక్షాబంధన పూజ, సుముహూర్తం,మాంగళ్య పూజ,మాంగళ్యధారణ , తలంబ్రాలు మొదలగు కళ్యాణ క్రతువులను,వేద మంత్రోచ్చారణలు మంగళ వాయిద్యాల నడుమ సీతారామచంద్రుల కళ్యాణ ఘట్టాన్ని ఆద్యంతం భక్తిరస భరితంగా స్మార్త ఆగమోక్తంగా నిర్వహించారు.అనంతరం స్వామి అమ్మవార్లకు ప్రసాద నివేదన చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు.ఈ కళ్యాణ వేడుకలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎం.వి.సురేష్ బాబు దంపతులు, ఆలయ సహాయ కమీషనర్ ఈరంకి. జగన్నాధరావు దంపతులు,పిఆర్వో తులా.రాముడు దంపతులు, ఏఈవో ప్రసాద్,సూపరింటెండెంట్లు అనకాపల్లి. ప్రసాద్, సతీష్, బలువు.సత్య శ్రీనివాస్, గొల్లు.సత్యనారాయణ, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ, పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు,యనమల.రాజేష్,దేవస్థానం అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు. రత్నగిరి ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.శ్రీ సీతారామచంద్రుల వారి కళ్యాణ కార్యక్రమం అనంతరం భక్తులకు వడపప్పు,పానకము మరియు స్వామివారి కళ్యాణ తలంబ్రాలను స్వామివారి ప్రసాదంగా వితరణ చేసారు.



# ఓటమి భయంతోనే బాబు ఢిల్లీ వెళ్లారు

## వైఎస్సార్సీపీనేత అమర్ నాధ్



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ప్రజలుకి అండగా ఉండాల్సింది పోయి...తనకే ప్రజలంతా అండగా ఉండాలని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కోరడం ఓటమి భయం వెంటాడటం వలనే జరుగుతుందని అనకాపల్లి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్ నాధ్ ఆరోపించారు. ఎన్నికల ఫలితాలు వెలువడటానికి ఇంకా 40రోజులు సమయం వుందని, దానికి 40 భయంతోకూడిన ఫిర్యాదు, సాకులు, చెబుతూ ప్రజలను పూర్తిగా తనవైపు మళ్లించుకోవాలని కుటియ యత్నం చేస్తున్నారని అన్నారు. ఈ మేరకు విశాఖలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో 38శాతం ఈవీఎంలు ఒక్క చంద్రబాబునాయుడేకి పనిచేయలేదా టీడీపీ నేతలందరికీ పనిచేయాలేదా...లేదంటే చంద్రబాబు కుటుంబానికి ఆయనేకే పనిలేయలేదా అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ఈ సారి పక్కాగా ఈవీఎంలను ఏర్పాటు చేసిందని, ఏ పార్టీకి ఓటు వేస్తున్నారో ఈవీఎంలో ఖచ్చితంగా కనిపించేటట్టు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వస్తుందని భయపడి చంద్రబాబు ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ పై కేంద్ర ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేయడానికి, అదే విధంగా ఏపీ ఎన్నికలపై జాతీయ నాయకులను రెచ్చగొట్టడానికి ఢిల్లీ వెళుతున్నారని ఆరోపించారు. ఈవీఎంలన్నీ సక్రమంగా పనిచేయలేదంటూనే 130 సీట్లు వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఎలా చెబుతున్నారని అన్నారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి రాగానే ఒకేసారి స్థానిక సంస్థలకు కార్పోరేషన్ లకు ఎన్నికలు పెట్టడానికి తమ అధినేత వైఎస్ జగన్ సిద్ధంగా ఉన్నారని అన్నారు. అసలు ప్రజలను అన్ని రకాలుగా మోసం చేసి చంద్రబాబుకి ఎలా ఓట్లు పడతాయని అనుకున్నారో అర్థం కావడం లేదని ఆరోపించారు అమర్ నాధ్. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కోలాగురువులు , రాష్ట్ర పార్టీ కార్యదర్శి రోగంలి జగన్నాధం , మాజీ ఎ.పి.పి.ఐ.సి మాజీ అధ్యక్షులు కొయ్య ప్రసాద్ రెడ్డి , రాష్ట్ర పార్టీ కార్యదర్శి సుంకరి గిరి బాబు , రాష్ట్ర పార్టీ అదనపు కార్యదర్శి రవి రెడ్డి , రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి జాన్ వెస్లీ , కోస్తా ఆంధ్ర మైనార్టీ అధ్యక్షులు ఐ.హెచ్ ఫారుఖి , జిల్లా నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు పిలా వెంకట లక్ష్మి , షరీఫ్ , జిల్లా పార్టీ అధికార ప్రతినిధి అజయ కుమార్ , పార్టీ ముఖ్య నాయుకులు సతీష్ వర్మ , జగదీష్ గారు తదితరాలు పాల్గొన్నారు.

### ఈనెల 16న పోలమాంబ అమ్మవారి జాతర

# అనుపు ఉత్సవం



విశాఖపట్నం : విశాఖలోని చినవాల్తేరు శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు మే 7వ తేదీ వరకూ వైభవంగా జరుగనున్నాయని దేవస్థాన ఈఓ నీలిమ, ప్రత్యేక ఉత్సవ అధికారులు శాస్త్రిలు తెలియజేశారు. నెలరోజుల పాటు నిర్వహించనున్న అమ్మవారి జాతరలో ఈనెల 15వ తేదిన తోళ్ళ ఉత్సవం, 16న అమ్మవారి జాతర అనుపు మహోత్సవం జరుగుతుందన్నారు. 23న మరువారం, 27తేదీన మహ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడానికి కమిటీ నిర్ణయించినట్టు చెప్పారు. మే3న, 30వ తేదీన అమ్మవారికి ప్రత్యేంగా తోమాల సేవ, 4వ మంగళవారం సహస్ర ఘట్టాభిషేకం నిర్వహించనున్నట్టు చెప్పారు. జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశామన్నారు. టి.సుబ్బిరామిరెడ్డి సేవాపీఠం ఆధ్వర్యంలో మంచినీ, ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నాయన్నారు. సుమారు రెండు లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని అంచనాలు వేస్తున్నామన్నారు. భక్తులకు సరిపడా ప్రసాదాలు కూడా తయారు చేసినట్టు చెప్పారు. ఈ సమావేశంలో అర్చకులు సత్యశ్రీనివాస్, శ్రీనివాస చక్రవర్తి, పి.అప్పలాచారి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### భీమిలి బీచ్ ను ఆర్.కె. బీచ్ లా డెవలప్మెంట్ చేస్తా అవంతీ



భీమునిపట్నం : వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు , నాయకులకు, బూత్ కన్వీనర్లు కు, ఏజెంట్లకు, మహిళ సోదరులకు, అందరికి ఇవే నా ధన్యవాదములు అని భీమిలి నియోజకవర్గం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్ గారు అన్నారు. రాష్ట్రంలో జగనన్న సీ..ఎం. అవుతున్నారు. అలాగే నేను గెలిచిన వెంటనే చిట్టివలస జ్యూట్ మిల్ సమస్యను మొదటిగా పరిష్కరిస్తానని, తాగునీటి సమస్య అనేది లేకుండా చేస్తానని, మహిళలకు న్యాయం చేస్తామని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.. భీమిలి బీచ్ ను ఆర్.కె. బీచ్ లా డెవలప్మెంట్ చేస్తానని హామీ ఇచ్చారు. ఏ సమస్యలు ఉన్న మీ గ్రామాల లో అవి తమ దృష్టికి తీసుకురావాలని కోరారు..ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. జీరు వెంకటరెడ్డి... పట్టణ ప్రధాన కార్యదర్శి భీమిలి..

*భీమునిపట్నం భీమిలి మండలం బోడమెట్టపాలెం గ్రామంలో విషాదం బొడ్డ అప్పలనాయుడు 31 అనే వ్యక్తి శెట్టిబలిజ తాటి చెట్టు ఎక్కి తాడు తెగడం తో చెట్టు మీదనుండి పడి మృతి చెందాడు ఇతనికి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు ఇతని మృతదేహం భీమిలి మార్చురీకి తరలింపు భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.*



### శారదా పీఠప్రాంగణంలో

# శ్రీ సీతారామ కళ్యాణానికి ఏర్పాట్లు




విశాఖపట్నం : జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానం దేంద్ర సరస్వతీ మహాస్వామివారి దివ్య ఆశీస్సులతో నేడు శ్రీరామనవమి సందర్భముగా పీఠప్రాంగణంలో ఏర్పాట్లు జరుగుతున్నవి. పీఠప్రాంగణంలో గల శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు లోకానికే ఆదర్శదంప తులైన శ్రీ సీతారాముల కళ్యాణానికి అని ఏర్పాట్లు ఉత్తర పీఠాధిపతి శ్రీ బాలస్వామి పర్యవేక్షణలో సన్నాహాలు జరుగుతున్నవి.

కావున భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ శారదా చంద్రమౌ ళీశ్వరుల ఆశీస్సులు, పూజ్య స్వామి వారి ఆశీస్సులు గైకొని, తీర్థప్రసాదాలు స్వీకరించవ లసినదిగా కోరు తున్నాము.

# మము బ్రోవమని చెప్పవే..

**రామతీర్థంలో నేడు శ్రీసీతారామ కళ్యాణ మహోత్సవం.. కొండపై జైనుల శిల్పాలు.. వెయ్యిఏళ్ల దేవాలయం.. కొండపై జలం**

*విజయనగరం : ద్వాపర యుగంలో పాండవులు వనవాస సందర్భంగా ఈ ప్రాంతలో సంచరించారు. అప్పుడు శ్రీకృష్ణుడిని తమతో రావలసినది కోరారు. అందుకు శ్రీ కృష్ణ పరమాత్మ సున్నితంగా తిరస్కరించి తన పూర్వ అవతారంలోని శ్రీసీతారామ లక్ష్మణ విగ్రహాలను తన హస్తములతో పాండవులకు ఇచ్చి తన బదులుగా ఆరాధించుకోమని తెలిపాడు. తదుపరి 16వ శతాబ్దంలో శ్రీ పూసపాటి సీతారామచంద్ర మహారాజు వారికి స్వప్నంలో శ్రీరామచంద్ర ప్రభువు సాక్షాత్కరించి ద్వాపరయుగంలో పాండవులకు ఇచ్చిన విగ్రహములు భూగర్భంలో ఉన్నాయని*



*నీటిమడుగున ఉన్న వాటిని తీయించి ఆలయ నిర్మాణం చేయమని తెలుపగా వెంటనే ఆ మహారాజు వాటిని తీసి ఆలయం నిర్మించడం జరిగింది. నీటి అడుగున అంటే తీర్థంలో దొరికాయి కావునా రామతీర్థంగా పేరువచ్చిందని ఆనాటి నుంచి శ్రీసీతారామకళ్యానం ఏటా నవమి మహోత్సవాలతో జరుగుతున్నాయని ప్రతీతి. కాగా బుద్ధుడు పర్యటించిన ప్రాంతం కావటంతో ఇక్కడ బుద్ధుని కొండ, జైనులు పర్యటించటంతో గుర్గాకొండ గురుభక్తకొండ ఉన్నాయి .బౌద్ధ ఆరామాలను కూడా ఇక్కడ తిలకించవచ్చు అన్ని మతాల సారం ఒక్కటే అనే చెప్పే కళ్యాణవేదిక అని భక్తులు నమ్ముతారు. వెయ్యి ఏళ్ళనాటి ఆలయం కూడా ఇక్కడ దర్శనమిస్తుంది. ఏటావేలాదిమంది భక్తులు తరలివస్తారు. సీతమ్మవారి స్నానాలగట్టు కొండపై ఉండడంతో భక్తులు అక్కడి కూడా వెళ్తారు. శివరాత్రి ..ఇతర పవిరత దినాల్లో జాతర ఉత్సవాలు భారీస్థాయిలో నిర్వహిస్తారు.*





### ముంబయిపై రాజస్థాన్ ఘన విజయం

ముంబయి: వాంఖడే వేదికగా ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఎట్టకేలకు రెండో విజయం సాధించింది. ఆరు వికెట్లు కోల్పోయి 188 పరుగుల భారీ టార్గెట్‌ను ఛేదించింది. మొదట అజింక్యా రహానె(37, 21 బంతుల్లో 6x4, 1x6), జోస్ బట్లర్(89, 43 బంతుల్లో 8x4, 7x6) బౌండరీలతో చెలరేగి మంచి శుభారంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ తొలివికెట్‌కు 60 పరుగులు జోడించాక రహానె ఔటయ్యాడు. అనంతరం బట్లర్, సంజుశాంసన్(31) నిలకడగా ఆడి రాజస్థాన్‌ను విజయంవైపు తీసుకెళ్లారు. ఈ క్రమంలో శాంసన్ ఔటయ్యాక రాజస్థాన్ 16 ఓవర్లకు 168/2తో పటిష్టస్థితిలో నిలిచింది.

# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి మహోత్సవ వేడుకలు

ములగాడ: పారిశ్రామిక ప్రాంతంలో శ్రీరామనవమి మహోత్సవాలు శనివారం ఘనంగా జరుపుకున్నారు ఇందులో భాగంగా మల్కాపురం నగరాల సంఘం వద్ద ఉన్న కోదండ రామ ఆలయంలో సీతా రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా మేళతాళాలతో ముత్యాల తలంబ్రాలతో సీతా రాముల వారి కళ్యాణం జరిగిన అనంతరం అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదం పంచి పెట్టారు ఇదే తరహాలో రామకృష్ణాపురం గౌరీ పరమేశ్వరి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు విన్ను తరగతిలో సీతారాముల విగ్రహాలను అలంకరించి మేళతాళాలతో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు గౌరీ సేవా సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటికీ సుమారు 46 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని సీతారాములకి వివాహం అయిన 3వ రోజు అంటే సోమవారం భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశామని దీనికి భక్తులందరూ హాజరు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో గౌరీ సేవా సంఘం సభ్యులు కె.వి.రమణ దాడి సత్యనారాయణ (డిపో) భోగవల్లి నాగభూషణం మజ్జి రమేష్ మజ్జి సోమేశ్ రమేష్ నాగరాజు అధిక శాతంలో భక్తులు పాల్గొన్నారు.

# 14న జగదాంబా సెంటర్ అంబికాబాగ్‌లో శ్రీ సీతారాముల కళ్యాణం..

విశాఖపట్నం : విశాఖ జగదాంబాసెంటర్ లోని అంబికాబాగ్ శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో ఈనెల 14న వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణం జరగనుందని ఈఓ పుష్పనాదం, శ్రీకనకమహాలక్ష్మి దేవస్థాన ట్రస్టు బోర్డు చైర్మన్ జర్రిపోతుల ప్రసాద్ లు చెప్పారు ఈ మేరకు ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వామి వారి కళ్యాణ వివరాలు తెలియజేశారు. వికారినామ చైతన్య శుద్ధ నవమి రోజున ఉదయం 10 గంటలకు స్వామివారి కళ్యాణం జరుగుతుందన్నారు. భక్తులు తిలకించేందుకు అన్ని రకాల ఏర్పాట్లతోపాటు, అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించున్నామన్నారు. ఈనెల 11వ తేదీ నుంచి 16వ తేదీవరకూ ప్రతీరోజూ 300 మంది భక్తులకు అన్నదానం చేస్తున్నామన్నారు. దేవస్థానం పూర్తి నిర్మాణం జరిగిన సంవత్సరం కళ్యాణం జరుగుతుండటం విశేషం మని శ్రీకనకమహాలక్ష్మి దేవస్థాన ట్రస్టు బోర్డు చైర్మన్ జర్రిపోతుల ప్రసాద్ చెప్పారు. స్వామికళ్యాణాన్ని చూసి తరించాలని భక్తులను కోరారు.

స్వామివారి కళ్యాణం జరిగే సమయంలో కళ్యాణం చేయించుకోవాలనుకుంటే భక్తులు ముందుగా రూ.1116 చెల్లించి కళ్యాణంలో కూర్చోవచ్చునన్నారు. కన్నుల పండువగా జరిగే స్వామివారి కళ్యాణాన్ని చూడటానికి ఈ ఏడాది మరింత మంది భక్తులు వస్తారని అంచనావేసి, సరిపడే ఏర్పాట్లును చేసినట్టు వివరించారు. వీఐపీ భక్తులకు, సాధారణ భక్తులకు ప్రత్యేక బ్యారికేడ్లను పెట్టామని అన్నారు. కార్యక్రమంలో ఏఈఓ రాంబాబు, జీఆర్కె ప్రసాద్, ప్రసాద్, ఆలయ కమిటీ ప్రతినిధులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణలో మరో ఎన్నికల జాతర

## జడ్పీటీసీ.. ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్: రాష్ట్రంలో మరో ఎన్నికల పోరు నగారా మోగనుంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ఈ నెల నాలుగో వారంలో ప్రారంభం కానుంది. వచ్చే నెల 14వ తేదీ లోపు మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తరువాతే ఈ ఓట్ల లెక్కింపు చేపడతారు.

రాష్ట్రంలో వరుస ఎన్నికల హవా నడుస్తోంది. కొద్ది నెలల క్రితమే శాసనసభ ఎన్నికలు, ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. రెండు రోజుల క్రితమే రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పూర్తయింది. ఆ ఓట్ల లెక్కింపు చేపట్టకముందే మరో ఎన్నికలు వచ్చాయి. త్వరలో పదవీకాలం ముగియనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఈ నెల 22 నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నికల నిర్వహణకు సిద్ధమన్న రాష్ట్ర ఎన్నికల సంఘం లేఖపై చర్చించి ఎన్నికల నిర్వహణకు నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలాంటి ఇబ్బంది లేదన్న కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి నేపథ్యంలో ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదించింది. లోక్ సభ ఎన్నికల ఫలితాల తర్వాతే ఓట్ల లెక్కింపు చేపట్టాలని స్పష్టం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీల ప్రాతిపదికగానే జరగనున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 5857 ఎంపీటీసీ స్థానాలు, 535 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. ఈ స్థానాలతో పాటు మండల, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవులకు కూడా ఇప్పటికే రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

మొదటి దశ పోలింగ్ తేదీ: 06.05.2019
రెండో దశ పోలింగ్ తేదీ: 10.05.2019
మూడో దశపోలింగ్ తేదీ: 14.05.2019

# అభివృద్ధిని చూసి గ్రాఫిక్స్ అనడం హాస్యాస్పదం



- రాజధానికి రైతులు భూములు మాత్రమే ఇచ్చారు
- రాష్ట్రంలో బిజెపీకి అకౌంట్ కూడా ఓపెన్‌కాదు
- ఏపీలో మళ్లీ టీడీపీదే అధికారం
- మాజీ ఎంపీ, భీమిలి టీడీపీ అభ్యర్థి సబ్బం హరి

విశాఖ సిటీ: గడిచిన 5 సంవత్సరాల చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కొత్తపుంతలు తొక్కిందని, రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రముఖ పరిశ్రమలను రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని మాజీ ఎంపీ, భీమిలి టీడీపీ అభ్యర్థి సబ్బం హరి పేర్కొన్నారు. శనివారం సీతమ్మధారలోని తన నివాసంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో సబ్బం హరి మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం నూతన రాష్ట్రంలో వేల కోట్ల రూపాయలు లోటు బడ్జెట్‌లో ఉన్నా రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి నూతన రాజధాని నిర్మాణం, పోలవరం సకాలంలో పూర్తి చేపట్టిన చంద్రబాబు అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు గ్రాఫిక్స్ అనడం హాస్యాస్పదమన్నారు. రాజధాని నిర్మాణాన్ని చంద్రబాబు బ్రహ్మాండంగా నిర్మిస్తున్నారని కితాబిచ్చారు.

అమరావతి, పోలవరం సందర్శించినట్లు తెలిపారు. రాజధానిలో రైతులు చెప్పిన మాటలే తాను పోటీ చేయడానికి ప్రేరేపించిందని స్పష్టంచేశారు. రాజధానికి రైతులు కేవలం భూములను మాత్రమే ఇచ్చారని, ఆ భూములలో ప్రభుత్వం బహుళ అంతస్తుల నిర్మాణం రాజధానికి పక్కా ప్రణాళికతో ఎన్నో నిర్మాణాలు చేపట్టారని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ టీడీపీనే గెలవబోతుందని, టీడీపీకి మహిళలు సంపూర్ణ మద్దతు ఇచ్చారని తెలిపారు. తెలుగుదేశం గెలిచిందంటే దానికి కారణం చంద్రబాబే అవుతారన్నారు. తాను గెలిచినా కూడా చంద్రబాబే కారణమన్నారు.

ఒకవేళ టీడీపీ గెలిచినా.. కేంద్రంతో ఘర్షణ తప్పే పరిస్థితి కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. బీజేపీని కాంగ్రెస్ ఎలా ఢీకొట్టబోతుందో వేచి చూడాలన్నారు. ఏపీలో మాత్రం బీజేపీ పనైపోయిందని, అకౌంట్ కూడా ఓపెన్ చేసే పరిస్థితి లేదని ఆయన తెలిపారు. ఎన్నికల్లో డబ్బులు పంచడానికి తాను వ్యతిరేకమన్నారు. కానీ డబ్బులు కూడా అవసరమని అర్థమైందన్నారు. రాజధాని కట్టాలంటే ఎంత కష్టమో తనకు తెలుసన్నారు. రాష్ట్రాభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతుందనే.. తాను టీడీపీలో చేరానన్నారు.

ప్రతీ వర్గానికి చంద్రబాబు మేలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్ నిర్మాణంలో తెలుగు ప్రజల కృషి ఉందన్న సంగతి మరిచిపోవద్దని హితవు పలికారు.

# వైభవంగా సీతారాముల కల్యాణం

## ఉగాది నుంచే నవమి వేడుకలు

వేములవాడ : ప్రముఖ పుణ్యక్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సీతారాముల కల్యాణం కన్నులపండువగా జరిగింది. కల్యాణాన్ని వీక్షించేందుకు భారీగా భక్తజనం హాజరయ్యారు.

వివిధ ప్రాంతాల నుంచి ఆలయం చేరుకున్న భక్తులతో ఆలయ పరిసరాలన్నీ కిక్కిరిసి పోయాయి. సీతారామ కల్యాణం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాములకు పంచ ఉపనిషత్తు ద్వారా అభిషేకం, శ్రీ రాజరాజేశ్వర స్వామి వార్లకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. కల్యాణం సందర్భంగా పట్టణ పురపాలక సంఘం తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు.

వేములవాడ ఆలయంలో శివుడికి, రాముడికి సమానంగా పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఆలయంలో శ్రీసీతారాముల కల్యాణం ప్రతిఏటా కనుల పండువగా అత్యంత వైభవంగా జరుగుతుంది.

శ్రీరామనవమి సందర్భంగా నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉగాది నుంచి ఆలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు కొనసాగుతున్నాయి. మహా శివరాత్రి జాతర తర్వాత ఆలయంలో జరిగే మరో పెద్ద జాతర శ్రీ సీతారామ కల్యాణం.

## పంటను మేక మేస్తే యువకుడి ప్రాణం తీశారు

వికారాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. పంటను మేక మేస్తుందని యువకుడిని నరికి చంపిన సంఘటన స్థానికంగా సంచలనం స ృష్టించింది. 21 ఏళ్ళ వయసున్న ,మాటలు సరిగా రాని యువకుడిని అత్యంత కిరాతకంగా వేట కొడవలితో నరికి చంపిన ఘటన ధర్మాపూర్ గ్రామ వాసులను ఉలికిపాటుకు గురిచేసింది. ఇక ఘటన వివరాలలోకి వెళితే ధర్మాపురం గ్రామానికి చెందిన బుడ్డా నరేష్ అనే యువకుడు తాను పెంచుకుంటున్న మేకను, దాని పిల్లలను మేపేందుకు చేనుకు వెళ్ళాడు. మేక పక్కనే ఉన్న జొన్న చేనులోకి వెళ్లడాన్ని అతను గమనించలేదు. మేక జొన్న ను తినడంతో చేను యజమాని అయిన అశోక్ ఆగ్రహానికి గురయ్యాడు. నరేష్ ను తిట్టిపోశాడు. "నా చేనులోకి మేకను వదులుతావురా?" అంటూ శివార్లో గొడవ పడ్డాడు. నానా దుర్భాషలాడాడు . ఇక అక్కడ నుండి ఇంటికి వెళ్లిన నరేష్ జరిగిన విషయం అంతా కుటుంబ సభ్యులతో చెప్పుకున్నాడు. ఊర్లోకి వచ్చాక కూడా అశోక్ ఊరుకోలేదు. రచ్చబండ దగ్గర పంచాయతీ పెట్టాడు. కుటుంబసభ్యులతో కలిసి రచ్చబండ దగ్గరకు వెళ్లి మరోసారి ఆ యువకుడితో గొడవకు దిగాడు. అందరూ చూస్తుండగానే.. వెంట తెచ్చుకున్న వేట కొడవలితో ఆ యువకుడిపై దాడి చేశాడు . అందరు చూస్తుండగా జరిగిన ఈ ఘటనతో అక్కడ ఉన్న వారంతా కంగుతిన్నారు. వేట కొడవలితో దాడి చెయ్యటంతో ఒక్కసారిగా నర్వ్ కుప్ప కూలాడు .ఆస్పత్రికి తరలించే లోపే నరేష్ మ ృతిచెందాడు. నరేష్ పై దాడి చేసిన అశోక్ ,అశోక్ తరపు బంధువులు ఈ ఘటన తర్వాత పరారయ్యారు. నరేష్ హత్య ఘటనతో ఆగ్రహంతో ఉన్న నరేష్ తరపు బంధువులు నిందితుల ఇళ్ల ముందు ఉన్న రెండు బైక్లను దహనం చేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. నరేష్ హత్య పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా ధర్మాపూర్‌లో ఈ హత్య నేపథ్యంలో తలెత్తిన ఉద్రిక్త పరిస్థితులను పోలీసులు అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

# మతి పోగొడుతున్న ఎయిర్‌టెల్ భామ



వాణిజ్య ప్రకటనలతో చాలా మంది మోడల్స్ మంచి గుర్తింపు తెచ్చుకుని నటులుగా మారుతుంటారు. మోడల్స్ ఎక్కువగా గ్లామర్ పరమైన సోపులు, సౌందర్య లేపనాలు లాంటి ఉత్పత్తులకు ప్రచారం కల్పించడానికి ఆసక్తి చూపుతుంటారు. అలా యాడ్స్ ద్వారా పాపులర్ అయి హీరోయిన్లుగా మారిన నటీమణులు ఉన్నారు. కానీ సాషా ఛెత్రి అందుకు పూర్తిగా భిన్నం. టెలికం సంస్థ ఎయిర్ టెల్ యాడ్ ద్వారా సాషా ఛెత్రి దేశవ్యాప్తంగా క్రేజీ సెలెబ్రిటిగా మారిపోయింది. ప్రస్తుతం సినిమా అవకాశాలు కూడా అందుకుంటోంది. తాజాగా సాషా ఛెత్రి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన బికినీ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. స్విమ్ సూట్ ధరించిన సాషా అందాలు ఆరబోస్తూ ఇచ్చిన ఫోజుకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. మహిళలు ఆలోచన కలిగి ఉండాలి.. తనదైన స్వభావంతో ఉండాలి.. అందంగా కనిపించాలి అంటూ సాషా తన బికినీ ఫొటోకు క్యాప్షన్ పెట్టింది. అందరిని ఆకట్టుకుని సాషా ఛెత్రి ఎయిర్టెల్ సంస్థ 4జి యాడ్ కోసం సాషా ఛెత్రిని ఎంపిక చేసుకుంది. ఆ యాడ్ సాషా జీవితాన్నే మార్చేసింది అని చెప్పొచ్చు. పొట్టి హెయిర్ స్టయిల్ తో, ఎయిర్ టెల్ యాడ్ లో చలాకీగా కనిపించిన సాషా అందరి ద ృష్టిని ఆకర్షించింది.అప్పట్లో సాషా గురించి నెటిజన్లు తెగ సెర్చ్ చేసేవాళ్ళు. ఇప్పుడు అందాల రాబోతుకు తెరతీసిన సాషా నటిగా కూడా తనదైన ముద్ర వేయాలని భావిస్తోంది. ఫొటో షూట్ థాయిలాండ్ లో నిర్వహించిన ఓ ఫొటో షూట్ లో భాగంగా సాషా ఇలా బికినిలో కనిపించింది. వైట్ డ్రెస్ లో ఉన్న మరో పిక్ లో సాషా హాట్ లుక్ లో కనిపిస్తోంది. సినిమాల్లో గ్లామర్ రోల్స్ కి కూడా తాను సిద్ధమే అంటూ ఇలా దర్శక నిర్మాతలకు సాషా సందేశాలు పంపుతోంది. సాషా నటించిన తొలి చిత్రం కిట్టి బట్టి. కంగనా రనౌత్, ఇమ్రాన్ ఖాన్ నటించిన ఈ చిత్రంలో సాషా చిన్న రోల్ ప్లే చేసింది. ఆపరేషన్ గోల్డ్ ఫిష్ ప్రస్తుతం సాషా ఆపరేషన్ గోల్డ్ ఫిష్ చిత్రంలో ఆది సరసన హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రంపై మంచి అంచనాలు నెలకొని ఉన్నాయి. స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆపరేషన్ గోల్డ్ ఫిష్ చిత్ర ఫస్ట్ లుక్ ని లాంచ్ చేశారు. ఇక సూపర్ స్టార్ మహేష్ చేతుల మీదుగా ఈ చిత్ర టీజర్ లాంచ్ అయింది. సాయి కిరణ్ అడవి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వీలైనంత త్వరగా విడుదల చేయాలని సన్నాహకాలు చేస్తున్నారు.



# చిత్రభాను

## ఈ వయసులో 70 కోట్ల టాక్స్ కట్టిన అమితాబ్ బచ్చన్!



భారత చలన చిత్ర రంగంలో అమితాబ్ బచ్చన్ స్థానం ఏంటో అందరికి తెలిసిందే. అమితాబ్ బచ్చన్ 76 ఏళ్ల వయసులో కూడా అలసట లేకుండా వరుస చిత్రాలతో దూసుకుపోతున్నారు. అమితాబ్ ఇటీవల నటించిన బద్లా చిత్రం 100 కోట్లకు పైగా వసూళ్లతో దూసుకుపోతోంది. అమితాబ్ బచ్చన్ కేవలం సినిమాలతో మాత్రమే కాదు వాణిజ్య ప్రకటనలతో కూడా బిజీగా గడుపుతున్నారు. అమితాబ్ అత్యధిక సంపాదన కలిగిన నటులలో ఒకరు. బిగ్ బి తాజాగా ఆదాయపు పన్ను విషయంలో వార్తల్లో నిలిచారు. అమితాబ్ బచ్చన్ ఇటీవల 2018-19 ఆర్థిక సంవత్సరానికి గాను 70 కోట్ల ఆదాయపు పన్ను చెల్లించిన ఆయన అధికార ప్రతినిధి ప్రకటించారు. ఇది నిజంగా ఆశ్చర్యపోయే విషయమే. కుర్ర హీరోలు, బాలీవుడ్ బడా స్టార్లతో పోటీ పడుతూ అమితాబ్ సంపాదనలో దూసుకుపోతున్నారు. ఈ వయసులో, ఇంత భారీ మొత్తంలో టాక్స్ చెల్లించడం మరే స్టార్ హీరోకు సాధ్యం కాదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. వరుస చిత్రాలు అమితాబ్ బచ్చన్ కట్టిన టాక్స్ విలువే 70 కోట్లు ఉంటే ఇక వార్షిక ఆదాయం ఏస్థాయిలో ఉంటుందో ఊహించుకోవచ్చు. వందల కోట్లల్లో ఉంటుంది. 76 ఎల్లా వయసులో అమితాబ్ తీరికలేకుండా నటిస్తున్నారు. ఇటీవల అమితాబ్ నటించిన బద్లా చిత్రం 100 కోట్ల వసూళ్లతో ఘనవిజయం సాధించింది. ఈ చిత్రానికి బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఓ నిర్మాత. ఇక అమితాబ్ ఆదాయం కేవలం సినిమాల ద్వారా మాత్రమే వస్తుందనుకుంటే పొరపాటే. అమితాబ్ వివిధ వాణిజ్య ప్రకటనల్లో నటిస్తూ ఆదాయం పొందుతున్నారు. 2084 మంది రైతులకు అమితం బచ్చన్ అధికార ప్రతినిధి విడుదల చేసిన ప్రకటనలో.. బిగ్ బి ఇటీవల ముజఫర్ నగర్ లో అప్పుల ఊబిలో కూరుకుపోయిన 2084 మంది రైతుల రుణాలు మాఫీ చేసినట్లు పేర్కొన్నారు. ఇలా చారిటి కార్యక్రమాల్లో కూడా అమితాబ్ ముందుంటారు.

పుల్వామా ఉగ్రదాడిలో మరణించిన ఒక్కో జవాను కుటుంబానికి అమితాబ్ 10 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఇలా చారిటి కార్యక్రమాలు నిర్వహిస్తూనే విధిగా ఆదాయపు పన్ను సకాలంలో చెల్లిస్తున్నారు. సౌత్‌లో జోరు ఇక సినిమాల విషయానికి వస్తే అమితాబ్ బచ్చన్ ఇప్పుడిప్పుడే సౌత్ చిత్రాలలో నటిస్తున్నారు.

సైరా నరసింహారెడ్డి చిత్రంలో అమితాబ్ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఓ తమిళ చిత్రంలో కూడా నటిస్తున్నారు. ఇక బాలీవుడ్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న బ్రహ్మాస్త్ర చిత్రంలో అమితాబ్ నటిస్తున్న సంగతి తెలిసిందే. రణబీర్ కపూర్, అలియా ఈ చిత్రంలో హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు.

## నాకు కడుపు వస్తే మీకు నొప్పేంటి?



సినీతారలను వారి కెరీర్ గురించి కంటే వ్యక్తిగత జీవితాలపైనే అనేక ప్రశ్నలు వెల్లువెత్తుతుంటాయి. ఎవరైనా డేటింగ్‌లో ఉంటే పెళ్లి ఎప్పుడని, పెళ్లి చేసుకొంటే పిల్లలు ఎప్పుడనే ప్రశ్నలను వారిని వెంటాడుతుంటాయి. ప్రస్తుతం బాలీవుడ్ తార దీపికా పదుకొన్‌కు అదే పరిస్థితి ఎదురవుతున్నది. తాను గర్భవతి అంటూ మీడియాలో హల్‌చల్ చేస్తున్న కథనాలపై దీపికా భగ్గుమన్నారు. బ్రిటన్‌కు చెందిన ఎక్స్‌ప్రెస్.కో.యూకే అనే వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఎలా ధీటుగా సమాధానం చెప్పారంటే.. తాను గర్భవతిని వస్తున్న వార్తలపై దీపికా పదుకోన్ వివరణ ఇస్తూ.. పెళ్లి తర్వాత మాత ృత్వం అనేది తప్పనిసరి. అది ఎప్పుడు కావాలో, ఆ ప్రక్రియ ఎప్పుడు జరుగాలో అది జరిగిపోతుంది. నా తల్లి దగ్గర నుంచి, నా స్నేహితుల వద్ద నుంచి మాత ృత్వం గురించి, అనుభూతి గురించి చాలా తెలుసుకొన్నాను అని అన్నారు. గర్భం దాల్చడమనేది గర్భం దాల్చడం అనేది స్త్రీ జీవితంలో ఓ భాగం. సెలబ్రిటీని అనే ఒకే కారణంతో దానిని హైలెట్ చేస్తూ.. దాని గురించి ఏదేదో రాస్తూ ఇబ్బందిని పెట్టడం సరికాదు. ఇలాంటి ప్రశ్నలు అడగడం ఆగినప్పుడే సమాజంలో, మీడియాలో మార్పు వస్తుందని బలంగా నమ్ముతాను అని దీపిక పదుకోన్ అన్నారు.

ఛపాక్ చిత్ర షూటింగ్‌లో దీపిక బిజీగా రణ్‌వీర్ సింగ్‌తో పెళ్లి తర్వాత దీపికా పదుకోన్ ప్రస్తుతం ఢిల్లీలో ఛపాక్ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉంది. మాలతి అనే యాసిడ్ బాధితురాలి జీవితం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతున్నది. యాసిడ్ ఎటాక్ బాధితురాలిగా, సామాజిక కార్యకర్తగా లక్ష్మీ అగర్వాల్ అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలోని పాత్రకు సంబంధించిన లుక్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. నిర్మాతగా మారిన దీపిక పదుకోన్ దీపికా పదుకోన్ నటిస్తున్న ఛపాక్ సినిమాకు మేఘనా గుల్జార్ దర్శకురాలు. గతవారమే ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లింది. ఈ సినిమా కోసం దీపికా తొలిసారి నిర్మాతగా మారింది.

## వంశీ పైడిపల్లి దర్శకత్వంలో?



ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న ఆర్.ఆర్.ఆర్ చిత్రంలో నటిస్తున్నారు రామ్‌చరణ్. ఇందులో ఆయన తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పాత్రను పోషిస్తున్న విషయం తెలిసిందే. ఎన్టీఆర్ కొమరం భీం పాత్రలో కనిపించనున్నారు. ఈ సంవత్సరాంతంలో చిత్రీకరణ పూర్తికానుంది. వచ్చే ఏడాది జూలైలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలావుండగా ఈ సినిమా అనంతరం వంశీపైడిపల్లి దర్శకత్వంలో రామ్‌చరణ్ ఓ చిత్రాన్ని చేయబోతున్నారని తెలిసింది. వంశీ చెప్పిన కథ నచ్చడంతో ఈ సినిమాకు రామ్‌చరణ్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని అంటున్నారు. డి.వి.వి.దానయ్య ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నారని సమాచారం. రామ్‌చరణ్-వంశీపైడిపల్లి కాంబినేషన్‌లో గతంలో ఎవడు వంటి విజయవంతమైన చిత్రం రూపొందిన విషయం తెలిసిందే. మరోవైపు వంశీపైడిపల్లి దర్శకత్వంలో మహేష్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న మహర్షి మే 9న ప్రేక్షకులముందుకురానుంది.

# సీతారాముల కల్యాణము చూతము రారండి..



విశాఖపట్నం : మద్దిలపాలెంలోగల పిఠాపురం కాలనీలో అర్చా మూర్తిగా వేంచేసియున్న శ్రీ సీతా రామ చంద్ర స్వామివారి వార్షిక తిరు కల్యాణ మహోత్సవములను ప్రస్తుత పరమపదవాసులు, శ్రీ భాష్యం అప్పలాచార్య స్వామి వారి అనుగ్రహంతో, శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ జీయరు స్వామి వారి మంగళాశాసనములతో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఒక ప్రకటనలో పేర్కొన్నది. నేటి ఉదయం 7 గంటల నుండి యాగ శాలార్చనలు, శేష హెూమం, మహా పూర్ణాహుతి, గరుడపతాకావరోహణం, అనంతరం 10 గంటలకు సీతారాముల కల్యాణ మహెూ త్సవం, సాయంత్రం 6 గంటలకు నాగవల్లీ చూర్ణోత్సవం, శ్రీ పుష్ప యాగం, 15వ తేదీ సోమవారం చక్రతీర్థం, స్వామి వారికి మహా నివేదనం, మంగళాశాసనం, తీర్థప్రసాద వితరణ తదితర పుణ్య కార్యక్రమములు కాలనీ వాసుల సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నట్లు శ్రీ సీతారామ చంద్రస్వామి రెలిజియస్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

కావున భక్తమహాశయులు, పురజనులందరూ ఈ కల్యాణ కార్యక్రమములో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి సీతారామ చంద్రుల కృపకు పాత్రులు కాగలరని ట్రస్టు సభ్యులు కోరుతున్నారు.

# ఏప్రిల్ 28న వైజాగ్ డాన్స్ తోన్...వీరుమామా



విశాఖపట్నం : అంతర్జాతీయ డాన్స్ డే సందర్భంగా ఈనెల 28వ తేదిన విశాఖ బీచ్ రోడ్డులో వీటీమ్ ఆధ్వర్యంలో వైజాగ్ డాన్స్ తోన్ అనే వినూత్న డాన్స్ వాక్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వీటీమ్ సీఈఓ వీరూమామ తెలియజేశారు. ఈ మేరకు నగరంలోని ఓ హోటల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కార్యక్రమనాకి సంబంధించిన పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా వీరూమామ మాట్లాడుతూ, వైజాగ్ ఎన్నో మారథాన్ కార్యక్రమాలు నగర వాసులు చూశారని కానీ ఈ సారి డాన్సు చేస్తూ నడిచే కార్యక్రమాన్ని ప్రజల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్నామని అన్నారు. ఇలా డాన్సు చేస్తూ నడిచే కార్యక్రమంలో వయసు బేధం లేకుండా ఎవరైనా పాల్గొన వచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని డాన్సు చేస్తూ నడిచే వారికి మంచి టీషర్టుతోపాటు, ఊపు వచ్చే డీజే, మంచి మంచి ఉత్సాహపూరిత సంగీతాన్ని అందించనున్నట్టు చెప్పారు. సినీతారలు, రాజకీయ ప్రముఖులు పాల్గొనే ఈ కార్యక్రమంలో సుమారు ఐదువేల మంది పాల్గొనే అవకాశం వుందన్నారు. మూడు కిలోమీటర్లు సాగే ఈ వైజాగ్ డాన్స్ తోన్ కార్యక్రమం బీచ్ రోడ్డులోని విశ్వప్రియ ఫంక్షన్ హాలు నుంచి పార్క్ హోటల్ వరకూ ఉదయం ఐదున్నర నుంచి 6.33 వరకూ జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే ఎంట్రీ ఫీజు రూ.300 చెల్లించాల్సి వుంటుందని, దానికి అదే ఖరీదు చేసే టీషర్టుతోపాటు బహుమతులు కూడా అందించనున్నట్టు చెప్పారు. విశాఖలో ప్రప్రధమంగా జరిగే ఈ కార్యక్రమాన్ని విశాఖవాసులు విజయవంతం చేయాలని వీరూమామ కోరారు. మరిన్ని వివరాలకు9030598236, 7095159731 నెంబర్లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సమిధ, వాసు, ప్రవీణ, సురేంద్ర, రాఘవ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీదే విజయం

## అవంతి ధీమా



విశాఖ సిటీ: ఏపీలో వైసీపీనే విజయం సాధిస్తుందని భీమిలి వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్ ధీమా వ్యక్తంచేశారు. చంద్రబాబుకు మనవడితో ఆడుకునేందుకు చాలా సమయం దొరుకుతుందని వ్యాఖ్యానించారు. పోలింగ్ నిర్వహణపై ఈసీతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి కూడా బాధ్యత ఉంటుందని తెలిపారు. ఆ విషయంపై చంద్రబాబు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కేంద్రాన్ని విమర్శించడమే చంద్రబాబు పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. చంద్రబాబు విధానాల వల్ల రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గతంలో కాంగ్రెస్‌ను ఓడించమన్నారు... ఇప్పుడేమో బీజేపీని ఓడించమని చెబుతున్నారన్నారు. మాట మార్చే విధానం ఆయనకే సొంతమని వెల్లడించారు.









VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com